కరీంనగర్ వార్త



కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 24, అక్టోబర్ 2026 16 పేజీలు

ప్రజలకు అత్యవసర సేవలు అందించడమే రెడ్ క్రాస్ లక్ష్యం కావాలి

నూతన కార్యవర్గానికి కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచన



2లో..



2 లో..

రోగం గోదావరిఖనిలో..

రిపోర్టు పెద్దపల్లిలో!

- నెలకు వేలాది నమూనాలు పెద్దపల్లికి తరలింపు
- నివేదికల కోసం రోగుల నిరీక్షణ
- వైద్య కళాశాలలో అందుబాటులో మోలిక వసతులు
- స్థానిక కేంద్రం ఏర్పాటుపై కానరాని కదలిక

గోదావరిఖని,ప్రభాత వార్త: ప్రభుత్వ వైద్య సేవల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు కీలకం. రోగికి ఏ వ్యాధి ఉందో గుర్తించి, సరైన సమయంలో చికిత్స అందించాలంటే పరీక్షల నివేదికలు వేగంగా రావాలి. అయితే గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఈ ప్రక్రియకు పెద్దపల్లి టీడయాగ్నోస్టిక్ కేంద్రంపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. గోదావరిఖని ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రితో పాటు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి సేకరిస్తున్న నమూనాలను పరీక్షల కోసం పెద్దపల్లికి పంపిస్తున్నారు. దీంతో నివేదికలు అందేందుకు సమయం పడుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు గోదావరిఖనిలో ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాల ఉండటంతో పాటు కొన్ని మోలిక వసతులు అందుబాటులో ఉన్నట్లు..



2లో..

అంతర్గాం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన రామగుండం సి.పి

అంతర్గాం, ప్రభాత వార్త :

అంతర్గాం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ ను గురువారం రాత్రి రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డు లు తనిఖీ చేసి కేసుల వివరాలను స్థానిక ఎస్.ఐ. ఉదయ్ కిరణ్ ను అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ పరిసరాలను పరిశీలించి సి. సి. కెమెరాల పనితీరును పరిశీలించి అవి నిరంతరం సక్రమంగా పనిచేసేలా..

- జల సంరక్షణ పనులను వేగవంతం చేయాలి
- ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ఉపాధి పనుల విస్తరణకు చర్యలు తీసుకోవాలి
- వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్..



2వ పేజీలో..

ఉపాధి హామీ పనులను పెంచాలి..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఉపాధి హామీ పనుల కల్పనను పెంచాలి. జల సంరక్షణ పనులను వేగవంతం చేయాల నీ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. జిల్లాలో వి బి జి ఆర్ ఎ ఎం ఉపాధి హామీ పనులు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం (ఐ హెచ్ హెచ్ ఎల్), తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, జల సంరక్షణ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

రోగం గోదావరిఖనిలో.. రిపోర్టు పెద్దపల్లిలో!

మొదటిపేజీ తరువాయి

సమాచారం. అయినప్పటికీ స్థానికంగా టీహబ్ ఏర్పాటు కాకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

నెలకు వేలాది నమూనాలు పెద్దపల్లికి....

పెద్దపల్లిలోని టీడయాగ్నోస్టిక్ కేంద్రానికి జిల్లా వ్యాప్తంగా ప్రతి నెలా సుమారు 15 వేల నుంచి 20 వేల వరకు నమూనాలు వెళ్తున్నట్లు అందిన వివరాలు వెల్లడిస్తున్నాయి. వీటిలో దాదాపు నాలుగో వంతు గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి సంబంధించినవేనని పేర్కొంటున్నారు. ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రితో పాటు పట్టణంలోని ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి సేకరించే రక్త నమూనాలు, ఇతర శాంపిళ్లను అక్కడికే పంపిస్తున్నారు. గోదావరిఖని ప్రాంతం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో నమూనాలు వెళ్తున్న నేపథ్యంలో స్థానికంగానే పరీక్షలు నిర్వహించే సదుపాయం ఉంటే ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. నమూనాల తరలింపు అవసరం తగ్గితే పరీక్షల నిర్వహణ మరింత సులభమయ్యే అవకాశం ఉంది.

నివేదికల కోసం రోగుల నిరీక్షణ

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఎంతో అవసరం. పరీక్షల నివేదికల ఆధారంగానే వైద్యులు తదుపరి చికిత్సపై నిర్ణయం తీసుకుంటారు. నమూనాలను మరో ప్రాంతానికి పంపించాల్సి రావడంతో నివేదికల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలు అవసరమైన సందర్భాల్లో పరీక్షల ఫలితాలు త్వరగా అందడం ప్రాధాన్యం సంతరించుకుంటుంది. అయితే నివేదికల జాప్యానికి రవాణా ఒక్కటే కారణమా, పరీక్షల నిర్వహణలో ఇతర సమస్యలున్నాయా అనే అంశాలపై అధికారిక సమాచారం అందుబాటులో లేదు. అయినప్పటికీ నమూనాల రవాణా ప్రక్రియను తగ్గించి, రోగులకు పరీక్షల సేవలను మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

వసతులున్నా టీహబ్ ?

గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలలో టీహబ్ ఏర్పాటుకు అవసరమైన విశాలమైన గదులు, కొన్ని రకాల ఆధునిక వ్యాధి నిర్ధారణ యంత్రాలు ఇప్పటికే అందుబాటులో ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో స్థానికంగా పరీక్షా కేంద్రం ఏర్పాటుకు ఉన్న అవకాశాలను అధికారులు పరిశీలించాలన్న డిమాండ్ వ్యక్తమవుతోంది. అయితే పూర్తిస్థాయి టీహబ్ నిర్వహణకు అవసరమైన అన్ని పరికరాలు, సాంకేతిక సదుపాయాలు, నిపుణులైన సిబ్బంది అందుబాటులో ఉన్నారా అనే అంశాన్ని నిర్ధారించాల్సి ఉంది. అవసరమైన వసతులను గుర్తించి, లోటుపాట్లను భర్తీ చేస్తే స్థానికంగా కేంద్రం ఏర్పాటు చేసే అవకాశాలను మెరుగుపరచవచ్చని వైద్య వర్గాలు భావిస్తున్నాయి.

అత్యవసర వైద్యానికి వేగవంతమైన పరీక్షలు

గోదావరిఖనిలో టీహబ్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చే నమూనాలను స్థానికంగానే పరీక్షించే అవకాశం ఉంటుంది. దీంతో రోగులకు నివేదికలు వేగంగా అందించడంతో పాటు వైద్య సేవల సమన్వయం మెరుగుపడే వీలుంది. పెద్దపల్లి కేంద్రంపై నమూనాల భారం కూడా కొంత తగ్గవచ్చు. ఈ నేపథ్యంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు గోదావరిఖని ప్రాంతం నుంచి వెళ్తున్న నమూనాల సంఖ్య, నివేదికల కోసం పడుతున్న సమయం, అందుబాటులో ఉన్న మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలన జరపాల్సిన అవసరముంది. స్థానిక టీహబ్ ఏర్పాటుకు ఉన్న సాధ్యాసాధ్యాలను అంచనా వేసి, అవసరమైన ప్రతిపాదనలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ప్రజలు కోరుతున్నారు. వైద్య సేవల కోసం గోదావరిఖని నుంచి పెద్దపల్లికి నమూనాలు పంపాల్సిన పరిస్థితికి ప్రత్యామ్నాయం చూపుతూ స్థానిక టీ హబ్ ఏర్పాటుపై అధికారులు ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారన్నది వేచి చూడాలి.

ఉపాధి హామీ పనుల కల్పనను పెంచాలి..



మొదటిపేజీ తరువాయి

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రానున్న కాలంలో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల కల్పనను పెంచాలని సూచించారు. ప్రస్తుతం రోజువారీ సగటున 60 మందికి ఉపాధి కల్పిస్తున్న నేపథ్యంలో, ప్రతి గ్రామంలో సగటున 45 మంది కూలీలకు పనులు కల్పించేలా చర్యలు తీసుకొని, ఆ సంఖ్యను స్థిరంగా కొనసాగించాలని ఆదేశించారు. కాలువల్లో పూడికతీత వంటి సామూహిక పనులను విస్తృతంగా చేపట్టాలని, పనుల షెల్ఫ్‌ను 200 శాతానికి పెంచాలని సూచించారు. సెప్టెంబర్ నెలకు నిర్దేశించిన మూడు లక్షల లక్ష్యంలో ఇప్పటివరకు రెండు లక్షల మేర పురోగతి సాధించినందున, మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

ఫార్మ్ పాండ్స్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

జిల్లాలో ఫార్మ్ పాండ్ల నిర్మాణానికి సంబంధించి 1,250 లక్ష్యానికి గాను 1,256 మంజూరు చేయగా, ఇప్పటివరకు 828 పనులు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. మిగిలిన పనులకు సంబంధించి మంజూరు, నిర్మాణ ప్రక్రియను సమన్వయంతో చేపట్టి రానున్న రెండు నెలల్లో లక్ష్యాన్ని పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.

జల సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు దోహదపడే మ్యాజిక్ సోక్‌పిట్స్, కమ్యూనిటీ సోక్‌పిట్స్, డ్రెయిన్ ఎండ్ సోక్‌పిట్స్ నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ పనులకు సంబంధించి సోమవారం లోగా మంజూరుల ప్రక్రియను పూర్తి చేయాలని, అక్టోబర్ 31 నాటికి మ్యాజిక్ సోక్‌పిట్ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యాల సాధనలో ఎంపీవోలు పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. బోర్‌వెల్ రీఛార్జ్ నిర్మాణాలకు సంబంధించి జిల్లాలో 177 లక్ష్యానికి గాను 118 పనులకు మంజూరు లభించిందని అధికారులు తెలిపారు. మిగిలిన పనుల పురోగతిని సమీక్షిస్తూ, తాగునీటి వనరుల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరులు వెంటనే పూర్తి చేయాలి

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం (ఐబీబీఎ) కింద మిగిలి ఉన్న 918 మంజూరులను డీఆర్‌డీఏ, హౌసింగ్ అధికారులు సమన్వయంతో వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు అర్హులైన లబ్ధిదారులకు మరుగుదొడ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా చర్యలు

ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడత నిర్మాణ పురోగతిని సమీక్షించిన కలెక్టర్, మొత్తం 11,654 ఇళ్ల లక్ష్యానికి సంబంధించి 10,901 ఇళ్లకు ప్రొసీడింగ్స్ జారీ చేసినట్లు తెలిపారు. మొదటి విడతలో మిగిలి ఉన్న 860 ఇళ్ల మంజూరు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రెండో విడతలో 4,953 కొత్త ఇళ్లు, 1,772 పైకప్పుల మార్పిడి పనులు కలిపి మొత్తం 6,725 ఇళ్లకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించాలని తెలిపారు. సంబంధిత శాసనసభ్యుల ప్రతిపాదనలు, గెజిటెడ్ అధికారుల ధ్రువీకరణ అనంతరం నిబంధనల ప్రకారం మంజూరు ఉత్తర్వులు జారీ చేసే ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఉపాధి కల్పన, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, జల సంరక్షణ, పారిశుద్ధం, పేదలకు గృహ వసతి కల్పన వంటి అంశాల్లో నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా సాధించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి, డీఆర్‌డీఓ రఘువరన్, డిప్యూటీ సీఈఓ పి. నరేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ, హౌసింగ్ పీడీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి , ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.





అంతర్గాం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన రామగుండం సి. పి.

మొదటిపేజీ తరువాయి

పర్యవేక్షణ చేయాలనీ సూచించారు.అవసరాల రీత్యా న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం పటిష్టమైన నిఘా ఉంచి నేరాల నియంత్రణ కు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ప్రజలకు అత్యవసర సేవలు అందించడమే రెడ్ క్రాస్ లక్ష్యం కావాలి



పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లాలో మానవతా సేవలను బలోపేతం చేస్తూ రక్తదానం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గానికి సూచించారు. శుక్రవారం నూతన కార్యవర్గ సభ్యులు కలెక్టర్‌ను కలిసి పరిచయం చేసుకుని, జిల్లాలో చేపట్టబోయే సేవా కార్యక్రమాలపై చర్చించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు రక్తదాన శిబిరాలు నిర్వహించాలని, ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. మానవ సేవే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజలకు అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందించాలని, రెడ్ క్రాస్ సేవలను జిల్లా అంతటా విస్తరించేందుకు కార్యవర్గ సభ్యులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో నూతన చైర్మన్ ఎరబాటి వెంకటేశ్వర్ రావు, వైస్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు, కోశాధికారి పాంపాటి శ్రీకాంత్, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు కావేటి రాజగోపాల్, డిస్ట్రిక్ట్ కమిటీ సభ్యులు డీవీఎస్ మూర్తి, గూళ్ళ అంజన్ కుమార్, వేల్పుల రమేష్, వేల్పూరి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంట నష్టంపై విచారణ జరిపించి పరిహారం అందించాలి

జిల్లా వ్యవసాయ అధికారికి రైతు కుంటూరి రాజయ్య వినతి

బయో పెస్టిసైడ్స్ పిచికారీతో పంట దెబ్బతిందని ఫిర్యాదు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం బాలరాజుపల్లె గ్రామంలో ఎస్కే రెడ్డి కంపెనీకి చెందిన బయో పెస్టిసైడ్స్ పిచికారీ చేసిన అనంతరం తన పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని రైతు కుంటూరి రాజయ్య తెలిపారు. తనకున్న 2 ఎకరాల 20 గుంటల పత్తి పంటలో దోమ ఉధృతి పెరగడంతో ఈ నెల 4న జూలపల్లి కేంద్రంలోని శ్రీ రామాంజనేయ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ దుకాణంలో బిల్లు నంబర్ 792 ద్వారా 'వజ్రం', 'ప్రెసిడెంట' మందులను కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. దుకాణ యజమాని సూచన మేరకు పిచికారీ చేయగా మొక్కలు ఎర్రబారి పంట దెబ్బతిన్నట్లు వెల్లడించారు. కంపెనీ ప్రతినిధి పరిశీలించినా, అధికారులు తిరిగి వచ్చి పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంటను పరిశీలించి నష్టాన్ని అంచనా వేయడంతో పాటు మందుల నాణ్యత, బ్యాచ్ వివరాలు, లేబుల్ సూచనలపై విచారణ జరపాలని జిల్లా వ్యవసాయ అధికారికి సమర్పించిన వినతిపత్రంలో కోరారు. విచారణలో బాధ్యత వహించాల్సిన వారిని గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటూ నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మానేరులో మునిగి సూరయ్యపల్లి పంచాయతీ కార్యదర్శి మృతి

- భర్తను రక్షించబోయిన భార్య పరిస్థితి విషమం

ముత్తారం, ప్రభాతవార్త:
ముత్తారం మండలం ఓడేడు గ్రామ శివారులోని మానేరులో ప్రమాదవశాత్తు మునిగి మంథని మండలం సూరయ్యపల్లి పంచాయతీ కార్యదర్శి శానిగరపు జయపాల్ (32) మృతి చెందాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్లలోని అత్తగారింటికి దసరా పండగకు వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. శుక్రవారం అత్తగారి ఇంటి నుంచి భార్య బిడ్డతో కలిసి స్వగ్రామానికి వస్తుండగా మానేరు వద్దకు చేరుకున్నారు. ఈ క్రమంలో సరదాగా స్నానం చేసేందుకు మానేరులోకి దిగాడు. అయితే ఇదే ప్రదేశంలో జాతీయ రహదారి నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన పెద్ద గుంతలో జయపాల్ మునిగాడు. అక్కడే ఉన్న అతని భార్య దీన్ని గమనించి భర్తను రక్షించేందుకు నీటిలోకి దిగగా, ఆమె కూడా నీటిలో మునిగింది. అటుగా వెళ్తున్న ఓడేడు గ్రామానికి చెందిన ఈశ్వర్ అనే వ్యక్తి దీన్ని గమనించి వారిని రక్షించేందుకు ప్రయత్నించాడు. అప్పటికే రాజేందర్ మృతి చెందగా, శ్రుతిని అపస్మారక స్థితిలో బయటకు తీసుకు వచ్చాడు. వెంటనే సి పి ఆర్ చేసి అంబులెన్స్ సహాయంతో ఆసుపత్రికి తరలించాడు. విషయం తెలుసుకున్న ముత్తారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ఎన్.రవికుమార్ తెలిపారు. అయితే భార్య పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం. దీంతో పండగ పూట ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



తొలితరం క్రికెటర్ జాలి ప్రతాప్ కన్నుమూత

గోదావరిఖని,ప్రభాతవార్త:
పారిశ్రామిక ప్రాంతంలో తొలితరం క్రికెటర్‌గా గుర్తింపు పొందిన సింగరేణి మాజీ ఉద్యోగి జాలి ప్రతాప్ అనారోగ్యంతో గురువారం కన్నుమూశారు. హైదరాబాద్‌లోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన పార్థివదేహాన్ని గోదావరిఖనిలోని స్వగృహానికి తీసుకొచ్చారు. అమెరికాలో ఉన్న ఆయన కుమారుడు శనివారం చేరుకోనున్న నేపథ్యంలో అదేరోజు అంత్యక్రియలు నిర్వహించనున్నారు.జాలి ప్రతాప్ క్రికెటర్‌గా, నృత్యకారుడిగా గోదావరిఖని ప్రజలకు సుపరిచితుడు. పారిశ్రామిక ప్రాంతంలో క్రికెట్ తొలినాళ్ల నుంచీ క్రీడాకారుడిగా గుర్తింపు పొందారు. క్రీడలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. ఆయన మృతి స్థానిక క్రీడా, కళారంగాలకు తీరని లోటని పలువురు పేర్కొన్నారు.ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కే.స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుమ్మడి కుమారస్వామి, టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారు పులి మోహన్, గోదావరి బ్లూస్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, కోచ్ డి.కిరణ్‌కుమార్ సంతాపం తెలిపారు. ఐఎన్‌టీయూసీ, ఎన్‌టీపీసీ ఉద్యోగ సంఘాల మాజీ నాయకుడు ముక్క సుదర్శన్, ప్రజానాట్యమండలి జాతీయ ఉపాధ్యక్షుడు కన్నం లక్ష్మీనారాయణ తదితరులు ప్రతాప్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



పన్ను ఎగవేతదారులపై కొరడా!

- బకాయిదారులకు రెడ్ నోటీసులు
- భువన్ సర్వేకు శనివారం గడువు

గోదావరిఖని,ప్రభాత వార్త:
రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె.అరుణశ్రీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వార్డు అధికారులు, సహాయకులు, రెవెన్యూ సిబ్బందితో పన్నుల వసూళ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.నగరపాలక సంస్థ ఆదాయం పెంచేందుకు ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, లైసెన్సు ఫీజులను లక్ష్యానికి అనుగుణంగా వసూలు చేయాలన్నారు. అనుమతులు లేని నిర్మాణాలకు నిబంధనల ప్రకారం 100 శాతం అపరాధ రుసుం విధించాలని సూచించారు. నివాస గృహాల అనుమతులు పొంది వాణిజ్య భవనాలుగా మార్చిన వారికి నోటీసులు జారీ చేయాలన్నారు.దీర్ఘకాలంగా పన్ను బకాయిలు చెల్లించని వారికి రెడ్ నోటీసులు ఇచ్చి, చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇళ్లు, భవనాల వివరాల సేకరణ, జియోట్యాగింగ్ కోసం నిర్వహిస్తున్న భువన్ సర్వేను శనివారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, కార్యదర్శి మహేశ్వర్‌రెడ్డి, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఖాజా, జూనియర్ అసిస్టెంట్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దు

- సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం డిమాండ్ - జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల ఆందోళనకు సంఘీభావం


పెద్దపల్లి, ప్రభాతవార్త:
జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 13 నుంచి ప్రారంభించిన నిరవధిక ధర్నాకు శుక్రవారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఎన్ హెచ్ ఎం పరిధిలో పనిచేస్తున్న వేలాది మంది సిబ్బంది ఎన్నో ఏళ్లుగా ప్రజలకు వైద్య, ఆరోగ్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలోనూ ప్రాణాలను లెక్క చేయకుండా విధులు నిర్వర్తించి ప్రజల ఆరోగ్య రక్షణకు కృషి చేశారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలులో ఉద్యోగుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం, వేతన సవరణ, కుటుంబ భద్రత, ఇతర సేవా హక్కులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి కల్లేపల్లి నవీన్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ కార్యదర్శి కొమ్ము కొమురయ్య, బుచ్చయ్య, సాయి ఆజాద్, మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు

గుండెపోటుతో ఒకరు మృతి

కాల్వ శ్రీరాంపూర్ : ప్రభాతవార్త
సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన బోడ మహిపాల్ రెడ్డి 43 అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు శుక్రవారం మండల కేంద్రం నుండి ద్విచక్ర వాహనం పై స్వగ్రామానికి వెళుతుండగా గంగారం గ్రామంలోని బస్టాండ్ లో అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో ద్విచక్ర వాహనంపై నుండి పడిపోయాడు అది గమనించిన స్థానికులు 10 8 ఫోన్ చేసి అంబులెన్స్ లో సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించారు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు పరీక్షించి మార్గమధ్యలో మృతి చెందాడని తెలిపారు మృతునికి భార్య లత కూతురు అక్షిత ఉన్నారు.



రోడ్డు ప్రమాదంలో బేగంపేట యువకుడు మృతి

రామగిరి ప్రభాతవార్త
వరంగల్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ముత్తే అరవిందు కళ్యాణ్(35) సం,,రాల యువకుడు గురువారం రాత్రి మృతి చెందాడు. బైక్ పై వెళ్తున్న సమయంలో అద్భుతప్పి డివైడర్ ను ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. చేతికందిన కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ విషాద ఘటనతో బేగంపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.వరంగల్ లో ఉద్యోగం చేస్తున్న అరవింద్ కళ్యాణ్ దసరా పండుగకు స్వగ్రామైన బేగంపేటకు వచ్చాడు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపి స్నేహితులను కలుసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సెలవులు ముగియడంతో తిరిగి ఉద్యోగ విధులు నిమిత్తం వరంగల్ కు వెళ్ళిన అతడు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం గ్రామస్తులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇటీవల తమతో సరదాగా గడిపిన యువకుడు ఇక లేడు అన్న వార్తను జీర్ణించుకోలేక కుటుంబ సభ్యులు మిత్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. ఎంజీఎంలో పోస్టుమార్టం అనంతరం బేగంపేట గ్రామంలో శుక్రవారం యువకుడి అంతక్రియలు నిర్వహించారు.



హనుమాన్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..



అంతర్గాం, ప్రభాత వార్త :
అంతర్గాం మండల పరిధిలోని గోలివాడ మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జీ పెంద్రు హనుమాన్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని రాజన్న సేవా సమితి అధ్యక్షురాలు, స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ సతీమణి మనాలి ఠాగూర్ అన్నారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో భాధపడుతూ ఇటీవల మృతి చెందిన హనుమాన్ రెడ్డి దశ దిన కర్మ కార్యక్రమం శుక్రవారం గోలివాడ లోజరుగగా దశ దిన కర్మ కు హాజరైన మనాలి ఠాగూర్ హనుమాన్ రెడ్డి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం హనుమాన్ రెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. మండలం లో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి హనుమాన్ రెడ్డి చేసిన కృషి ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకుడు పెండ్యాల మహేష్,పూదరి సత్తయ్య గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సింగం కిరణ్ కుమార్ గౌడ్, సర్పంచ్ లు కొలిపాక చంద్రా రెడ్డి, ముక్కెర రాజమౌళి, మాధవ రావు, రాజ్ కుమార్ యాదవ్,బోడకుంట సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

హలో శ్రీనివాస్.. ఛలో కోరుట్ల

శ్రీనివాస మిత్రుల తృతీయ వార్షికోత్సవానికి సర్వం సిద్ధం

కోరుట్లలో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ మూడవ వార్షికోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త : తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీ ఆదివారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని జీఎస్ గార్డెన్స్‌లో శ్రీనివాస మిత్రుల తృతీయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వూట్కూరి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్థానిక జీఎస్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024లో సంస్థ తొలి వార్షికోత్సవాన్ని కరీంనగర్‌లోని టీటీడీ కళ్యాణ మండపంలో, రెండవ వార్షికోత్సవాన్ని కరీంనగర్‌లోని పీవీఆర్ ప్లాజా ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించామన్నారు. ప్రస్తుతం మూడవ వార్షికోత్సవాన్ని కోరుట్లలో నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ స్థాపించిన నాటి నుంచి గత మూడు సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు, తలసేమియా బాధితులకు రక్త సహాయం, పర్యావరణ పరిరక్షణ, మొక్కల నాటడం, సీడ్ బాల్స్ తయారీ, విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజల్లో సేవాభావాన్ని, సామాజిక చైతన్యాన్ని



పెంపొందిస్తున్నామన్నారు. ఈ నెల 25న జరిగే తృతీయ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు కోరుట్ల శ్రీనివాసుల సలహా మండలి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణలోని వివిధ జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల్లో ఉన్న శ్రీనివాస మిత్రులందరూ ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నీలి శ్రీనివాస్, శ్రీరాముల శ్రీనివాస్, బెజ్జరపు శ్రీనివాస్, తూం శ్రీనివాస్, చిలుక శ్రీనివాస్, పోతుగంటి శ్రీనివాస్, సంగ శ్రీనివాస్, బెజ్జంకి శ్రీనివాస్ రావు, బాజోజి శ్రీనివాస్, గాంధారి శ్రీనివాస్, కటకం శ్రీనివాస్, ఉడుత శ్రీనివాస్, ఇంద్రాల శ్రీనివాస్, ఒటారికారి శ్రీనివాస్, బొల్లెపల్లి శ్రీనివాస్, గంగుల రాజశేఖర్, గౌతమ్, విశిష్ట, తొగిటి లక్ష్మన్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామం లో సాగు భూమి సంరక్షణ ఖేత్ భచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి నాగమణి మాట్లాడుతూ భూమిని ఏవిదంగా పరిరక్షించుకుంటూ యాసంగిలో వరి పంటకు అవసరమైన నీరు సరిపోదు కాబట్టి వరి పంట వేయకుండా అపరాలకు మొగ్గు చూపాలని రైతులకు వివరించారు. సబ్సిడీలో పెసల్లు మినుములు అందుబాటులో వున్నవని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లా ఉద్యాన అధికారి కట్ట లత మాట్లాడుతూ పంటమార్పిడిలో భాగంగా రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని ఆయిల్



పామ్ సాగు రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని, మండలంలో ఆయిల్ పామ్ తోటలు నాటిన రైతుల తోటల్లో దిగుబడులు మొదలై ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేస్తారని గెలలు వచ్చిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ముందుకు వచ్చి ఆయిల్ పామ్ సాగు చేపట్టి అధిక ఆదాయం పొందాలని ఆకాంక్షించారు. ఉద్యాన విస్తరణ అధికారి అన్వేష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటలు నాటుకునే రైతులకు ప్రభుత్వం భారీగా సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహిస్తుందని ఒక మొక్క ఖరీదు 193 అవగా రైతు వాటాగా 20 రూపాయలు చెల్లిస్తే సరిపోతుందన్నారు. డ్రిప్ పైన కూడా సబ్సిడీలు ఇస్తూ ప్రోత్సహిస్తుందని ఆసక్తి గల రైతులు మీ వ్యవసాయ విస్తరణ అధికారికి గానీ, ఉద్యాన విస్తరణ అధికారికి గానీ దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధ్యాగ గంగాధర్, ఏఈవో ఫమినా, గ్రామ రైతులు పాల్గొన్నారు

కోరుట్ల వార్త



ఐసీడీఎస్ ప్రాజెక్టులో అర్హులైన వారికి అవకాశం

మేడిపల్లి, ప్రభాతవార్త :



ఐసీడీఎస్ జగిత్యాల ప్రాజెక్టు పరిధిలోని ఉమ్మడి మేడిపల్లి మండలంలోని గల పసునూర్ తండా, గోవిందారం, మేడిపల్లి, తొంబరావు పేట నాలుగు గ్రామాల అంగన్‌వాడీ టీచర్ పోస్టుకు గ్రామ నోటిఫికేషన్ జారీ చేశారు. దీనిలో భాగంగా అర్హులు, అనర్హుల జాబితాను గ్రామ పంచా యతీలలో అంటించడం జరిగిందనీ సీడీపీఓ జయప్రద తెలిపారు. దరఖాస్తు దారులు తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించు కోవాలని సూచించారు. జాబితాపై అభ్యంతరాలు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించి వివరాలు తెలియజేయాలన్నారు. అర్హులైన అభ్యర్థులకు అవకాశం కల్పించేలా ఐసీడీఎస్ అధికారులు చర్యలు చేపట్టామని, తదుపరి ప్రక్రియకు సంబంధించి అధికారిక సమాచారం కోసం అభ్యర్థులు సంబంధిత కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో క్లిష్ట ప్రసవానికి విజయవంతంగా శస్త్రచికిత్స

తల్లీ బిడ్డ క్షేమం..

వైద్య బృందాన్ని అభినందించిన సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్





పెద్దపల్లి, ప్రభాతవార్త: జూలపల్లి గ్రామానికి చెందిన 30 ఏళ్ల గర్భిణికి క్లిష్ట పరిస్థితుల్లో శస్త్రచికిత్స ద్వారా ప్రసవం నిర్వహించి తల్లీబిడ్డను క్షేమంగా కాపాడినట్లు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ వెల్లడించారు. గర్భిణి ఆసుపత్రికి వచ్చిన అనంతరం నిర్వహించిన పరీక్షలు, స్కానింగ్‌లో ఉమ్మనీరు చాలా తక్కువగా ఉండటం, శిశువు మలం విడుదల చేయడం, అధిక రక్తపోటు, గర్భాశయంలో సుమారు 10 సెంటీమీటర్ల ఫైబ్రాయిడ్ ఉన్నట్లు గుర్తించారు. పరిస్థితి తీవ్రతను పరిగణనలోకి తీసుకుని వైద్య బృందం అప్రమత్తంగా శస్త్రచికిత్స నిర్వహించి విజయవంతంగా ప్రసవం చేసింది. గైనకాలజిస్ట్ డాక్టర్ రవళిక, అనస్థీషియా వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సేవలను సూపరింటెండెంట్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రిలో లాపరోస్కోపిక్ సర్జరీలు, లేజర్ చికిత్సలు, ఫిస్టులా, యూరాలజీ శస్త్రచికిత్సలు, ఆర్థోస్కోపీ, కేటరాక్ట్ సర్జరీ, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ వంటి అధునాతన సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఖరీదైన చికిత్సల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా జిల్లా ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్య సేవలు పొందాలని ప్రజలకు సూచించారు.

పోలీసు సిబ్బందిలో ప్రజానుకూల దృక్పథం పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవం సందర్భంగా పోలీసు సిబ్బందిలో ప్రజానుకూల పోలీసింగ్‌పై అవగాహన పెంపొందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పర్యవేక్షణలో సీసీ ఆర్ బీ ఇన్‌స్పెక్టర్ గోపి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. పీసీ నుంచి ఏఎస్ ఐ వరకు సిబ్బందికి ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు, సోషల్ మీడియా వినియోగంపై అంశాలు కేటాయించగా, ఎస్ ఐ/ఆర్ ఎస్ ఐ, ఆపై హోదాల అధికారులకు ప్రజల గౌరవం పొందడం, క్షేత్రస్థాయి పోలీసింగ్ బలోపేతంపై అంశాలు ఇచ్చారు. తెలుగు లేదా ఆంగ్లంలో వ్యాసాలు రాసే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమాలు జవాబుదారీతనం, వృత్తిపరమైన నిబద్ధతను పెంచుతాయని అధికారులు తెలిపారు.

విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న ప్రభుత్వం

మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు,



మానకొండూర్, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిరోజు ఉదయం అల్పాహారం అందిస్తుందని మానకొండూరు మండల సర్పంచ్ల పోరం అధ్యక్షుడు, వెల్ది గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు అన్నారు. శుక్రవారం మాన కొండూరు మండలంలోని వెల్ది గ్రామంలోని ప్రభుత్వ హై స్కూల్, ఎంపీపీ ఎస్ (ఎస్సీ, బీసీ) పాఠశాలలో నూతనంగా అమలు అయినా అల్పాహారం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థుల కోసం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అల్పాహార కార్యక్రమాన్ని నూతనంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు అల్పాహారం అందిస్తే ఉత్సాహంగా పాఠశాలకు హాజరై, విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ చూపే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యా కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోషిని, ప్రభుత్వ హైస్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు వనజ, సుజల,ప్రసన్న, వివో అధ్యక్షురాలు వనిత, ఎస్ఎంసి చైర్మన్ సంధ్య, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు 45 రోజుల గడువు.. బకాయిలు చెల్లించాలి

- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు స్పష్టీకరణ
- గడువులోగా చెల్లించకుంటే ఆస్తుల జప్తునకు చర్యలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



డిఫాల్ట్ రైస్ మిల్లర్లు తమ పెండింగ్ బకాయిలన్నింటినీ చెల్లించేందుకు ప్రభుత్వం 45 రోజుల గడువు కల్పించిందని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులు, డిఫాల్ట్ రైస్ మిల్లర్లతో బకాయిల వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ఇచ్చిన గడువును సద్వినియోగం చేసుకొని నిర్ణీత సమయంలో బకాయిలు చెల్లించాలని సూచించారు. డిఫాల్ట్ మిల్లర్లకు చెందిన స్థిర, చర ఆస్తులను గుర్తించి పూర్తి వివరాలు సేకరించాలని సబ్ రిజిస్ట్రార్ అధికారులను ఆదేశించారు. 45 రోజుల్లోగా బకాయిలు చెల్లించకపోతే సంబంధిత మిల్లర్ల ఆస్తులను జప్తు చేసేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ గంగయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల మేనేజర్ శ్రీకాంత్, సబ్ రిజిస్ట్రార్ అధికారులు, సంబంధిత అధికారులు, డిఫాల్ట్ రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ గజ్జి కృష్ణ

- పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌లో రికార్డుల పరిశీలన
- ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని సూచన

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌ను పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు. స్టేషన్‌కు వచ్చిన ఏసీపీకి సీఐ రమేష్ బాబు మొక్క అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్‌లో వివిధ కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, కేసుల వివరాలు, వాటి నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండటంతో పాటు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సీఐ రమేష్ బాబు, పోలీసు సిబ్బందికి ఏసీపీ సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ తనిఖీలో ఏసీపీ గజ్జి కృష్ణతో పాటు టౌన్ సీఐ కె. ప్రవీణ్ కుమార్, ఎస్సై ఆర్. స్వామి, ఎస్ ఐ రవళి, ఎ ఎస్ ఐ అంజయ్య పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల పదోన్నతుల సమస్య పరిష్కరించాలి

మంత్రికి మెరిట్-కమ్-సీనియారిటీ విధానంపై అసోసియేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



విద్యుత్ శాఖలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సీనియారిటీ, పదోన్నతి ప్రయోజనాలకు సంబంధించిన దీర్ఘకాలిక మెరిట్-కమ్-సీనియారిటీ సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్‌ను తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ, అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అరేపల్లి మోహన్‌తో కలిసి మంత్రిని కలసి వినతిపత్రం అందజేశారు. సంబంధిత విధానానికి ప్రభుత్వ ఉత్తర్వులు లేదా సాధారణ పరిపాలనా శాఖ మార్గదర్శకాల్లో ఆధారం లేదని వారు వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీతో మాట్లాడారు. విద్యుత్ సంస్థల సీఎండీలు, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, సాధారణ పరిపాలనా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శితో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు త్వరితగతిన అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. ప్రధాన కార్యదర్శి బక్క దానయ్య నాయకత్వంలో సమర్పించిన వినతిలో అరేపల్లి శ్రీనివాస్, కె. ఉపేందర్, దయానంద్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కనగర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు

- డైరెక్టర్లుగా తొమ్మిది మంది విజయం



ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలం కనగర్తి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లో తొమ్మిది మంది డైరెక్టర్లుగా విజయం సాధించారు. సహకార సంఘం ఎన్నికల అధికారిగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం. శ్రీనివాస్ ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 277 ఓట్లు పోలవగా, వాటిలో 15 ఓట్లు తిరస్కరణకు గురయ్యాయి. హోరాహోరీగా సాగిన పోటీలో మచ్చ నర్సింగం అత్యధికంగా 186 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు. ఆయనతోపాటు కలవేని పోచమల్లు, దాసరి రాజు, తుడి కిరణ్, యాదగిరి స్వామి, పెండం కుమార్, పిట్టల రమేష్, యాదగిరి కృష్ణయ్య, పిట్టల సదయ్య డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. విజయం సాధించిన నూతన డైరెక్టర్లను సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పిట్టల రవికుమార్, కనగర్తి సర్పంచ్ చొప్పరి సంధ్యారాణి కుమార్, చొప్పరి రాజయ్య, పిట్టల ఎల్లయ్యపల్లి ఉపసర్పంచ్ పెండెం శ్రీకాంత్‌తోపాటు సంఘం నాయకులు, సభ్యులు అభినందించారు.

పెద్దాపూర్ మోడల్ స్కూల్‌లో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

జూలపల్లి,ప్రభాతవార్త: :

పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.స్కూల్‌లో ఖాళీగా ఉన్న బోధనా పోస్టుల భర్తీ కోసం అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులకు సంబంధిత విభాగంలో ఏదైనా పీజీతో పాటు బి.ఈడీ అర్హత ఉండాలని ప్రకటనలో పేర్కొన్నారు.ఎంపికైన గెస్ట్ ఫ్యాకల్టీకి నెలకు రూ.16,500 గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 26వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాల కోసం పెద్దాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌ను వి. సరిత సంప్రదించాలని కోరారు.

ప్రభాస్ జన్మదినం సందర్భంగా అన్నదానం..

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



సినీ నటుడు ప్రభాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన అభిమానులు సేవా కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో చాతల శివ, పూసాల రాకేష్ ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. కేంద్రంలోని చిన్నారులు, వృద్ధులకు భోజనం వడ్డించి, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రభాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చాతల శివ మాట్లాడుతూ.. ప్రభాస్ సేవా కార్యక్రమాలు తమకు స్ఫూర్తినిస్తున్నాయని, అందుకే ప్రతి ఏటా ఆయన పుట్టినరోజున అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. ‘బాహుబలి’ చిత్రంతో తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన ప్రభాస్ వ్యక్తిత్వం అందరికీ ఆదర్శమన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గర్వందుల సతీష్, ఉపాధ్యక్షుడు పూసాల రాకేష్, ప్రధాన కార్యదర్శి కానిగంటి శ్రీకాంత్, ఎలిగేడు మండల అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్, కేంద్ర ఇన్‌ఛార్జి శ్రీనివాస్, ఫౌండేషన్ సభ్యుడు దేశెట్టి రమేష్, సిబ్బంది సరస్వతి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన దసరా సెలవులు పాఠశాలలకు విద్యార్థుల గైర్హాజరు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

దసరా సెలవులు ముగిసినప్పటికీ పాఠశాలలకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కాకపోవడంతో మండలంలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థుల సందడి కనిపించలేదు. సెలవుల అనంతరం పాఠశాలలు శుక్రవారం నుండి పునఃప్రారంభమైనప్పటికీ కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల హాజరు చాలా తక్కువగా నమోదైనట్లు తెలుస్తోంది. దసరా పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామాలకు వెళ్లిన కొందరు విద్యార్థులు ఇంకా తిరిగి రాకపోవడం, ప్రయాణాల కారణంగా పాఠశాలలకు హాజరు కాలేకపోవడం ఇందుకు కారణాలుగా భావిస్తున్నారు. విద్యార్థుల గైర్హాజరుతో తరగతి గదులు వెలవెలబోయాయి. విద్యార్థులందరూ పాఠశాలలకు క్రమం తప్పకుండా హాజరై చదువుపై దృష్టి సారించేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. విద్యార్థులు పాఠశాలలకు క్రమం తప్పకుండా హాజరుకావడం



ద్వారా విద్యా ప్రమాణాలను మెరుగుపరుచుకోవచ్చని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

తె జ స పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంతి మోహన్ రెడ్డికి ఘన సన్మానం

ఇబ్రహీంపట్నం, ప్రభాత వార్త

: తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడిగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన కంతి మోహన్ రెడ్డిని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా కంతి మోహన్ రెడ్డి స్వగ్రామమైన ఇబ్రహీంపట్నంలోని కొత్త బస్‌స్టాండ్ ప్రాంతంలో శుక్రవారం తెలంగాణ జనసమితి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామంలోని వివిధ కుల సంఘాల పెద్దల ఆధ్వర్యంలో ఆయనను శుక్రవారం ఘనంగా సన్మానించారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ, కంతి మోహన్ రెడ్డి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆయనకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవి దక్కడం పార్టీకి, ఇబ్రహీంపట్నం ప్రాంతానికి గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో తెలంగాణ జన సమితి పార్టీ పేదలు, రైతులు, బలహీన వర్గాల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు




తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, తెలంగాణ జన సమితి పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు జిల్లపెల్లి దిలీప్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు కంతి రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఏశాల గంగా రెడ్డి, రెబ్బటి మల్లయ్య యాదవ్, నందగోపాల్, గజ్జ రాజేందర్, కనుక కృష్ణ, గంగాధర్, చిన్నయ్య, గూడ రాజారెడ్డి, కాట దశరథ్ రెడ్డి, పెద్దబోయిన రమేష్, గడ్డమీద నరేందర్, బద్ది రాములు, మోసే సంజీవ్, కంతి కరుణాకర్, గజ్జ రాజశేఖర్, ఎండీ సలీం, సిరాజ్, కనక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్ధండి పుష్కర ఘాట్‌ను పరిశీలించిన

ఎమ్మెల్యే సంజయ్‌సదర్‌మట్ బ్యారేజ్‌తో భూగర్భ జలాల పెరుగుదల.. రైతులకు ప్రయోజనం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్ధండి గోదావరి పుష్కర ఘాట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరి నదిలో నీటి నిల్వలు, పరిసర ప్రాంతాల పరిస్థితులను ఆయన పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మూలరాంపూర్ వద్ద గోదావరి నదిపై ఒక టీఎంసీ సామర్థంతో నిర్మించిన సదర్‌మట్ బ్యారేజ్ బ్యాక్‌వాటర్ వల్ల ఎర్ధండి నుంచి గుమ్మిర్యాల వరకు నీరు నిల్వ ఉంటోందని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు. దీనివల్ల భూగర్భ జలాలు పెరిగి, పరిసర ప్రాంతాల రైతులకు సాగునీటి పరంగా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఈ నీటి నిల్వలు ఈ ప్రాంత రైతులకు వరప్రదాయినిగా నిలుస్తాయని తెలిపారు. అనంతరం పుష్కర ఘాట్ వద్ద ఉన్న పరిస్థితులు, గోదావరి జలాల వినియోగం,



బ్యారేజ్ బ్యాక్‌వాటర్ వల్ల పరిసర గ్రామాలకు కలిగే ప్రయోజనాలు, పుష్కర ఘాట్ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు భారత రాష్ట్ర సమితి నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

దళితులపై దాడులకు పాల్పడితే సహించేది లేదు

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్క కమలాకర్

మల్లాపూర్ ప్రభాతవార్త:

దళితులపై దాడులు చేస్తే సహించేది లేదని ఆల్ ఇండియా యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్క కమలాకర్ హెచ్చరించారు. శుక్రవారం మల్లాపూర్ మండలంలోని వేంపల్లి లో బాధిత దళిత కుటుంబాన్ని డివిజన్ అధ్యక్షుడు శోభన్ తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంపల్లి గ్రామంలో దుర్గాదేవి నిమజ్జన ఉత్సవాలలో పాల్గొన్న దళిత మహిళపై విచక్షణ రహితంగా దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షి ంచే వరకు బాధితుల వెంట ఉండి ఉద్యమిస్తామన్నారు. దళితులు, పేద వర్గాలపై జరిగే దాడులను ప్రభుత్వాలు ఎంత మాత్రము ఉపేక్షి ంచవద్దని కోరారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేసిన బాధితులపై, వారి కుటుంబ సభ్యులపై మళ్ళీ దూషణలు, దాడులు



జరగకుండా పోలీసులు తగు రక్షణ కల్పించాలని, లేనియెడల ఆల్ ఇండియా భారత అంబేద్కర్ యువజన సంఘం తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును విచారించి నిందితులకు కఠిన శిక్ష పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

మెట్‌పల్లి వార్త



పుష్కలంగా ఇసుక దందా

మల్లాపూర్ ప్రభాతవార్త



ఇటీవలేమల్లాపూర్ మండల వ్యాప్తంగా గోదావరి వాగుల నుండి అక్రమ ఇసుక రవాణా యదేచ్ఛగా కొనసాగుతూ జోరు అందుకుంది. గోదావరి తీర ప్రాంతాలైన సంగెం శ్రీరాంపూర్, కొత్తధామరాజు పల్లి, వాల్గోండా గ్రామాల నుండి నిత్యం వందలాది సంఖ్యల ట్రాక్టర్లలో ఇసుక అక్రమంగా జరుగుతూ కొందరి అధికారులు జేబులను నింపుతుంది. రాత్రి పగలు తేడా లేకుండా అక్రమంగా నడిచే ట్రాక్టర్లు రోడ్డు ఎక్కుతున్న మామూళ్ల మత్తులో అధికారులు తుగిపోతూ పట్టించుకోవడం లేదు. కాగా ఇదే అదునుగా భావించిన వాల్గోండ గ్రామంలో అక్రమంగా నడిచే ఇసుక రవాణాకు కొందరు బహిరంగ అక్రమ వేలం పాట చేపట్టగా అదే గ్రామానికి చెందిన వ్యక్తి మూడు లక్షల రూపాయలకు పైగా చెల్లించి టెండర్ దక్కించుకోవడం అధికారుల పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుంది. అసలే భూగర్భజలాలు అడుగంటి పోతున్న తరుణంలో, ఇలాంటి అక్రమ వేలాలు అరికట్టాల్సిన అధికారులు ప్రోత్సహిస్తూ ఉండడంతో ఇసుక అక్రమ వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇప్పటికైనా రెవెన్యూ పోలీస్ అధికారులు దృష్టి సారించి ఇసుక అక్రమ రవాణాను అడ్డుకుంటారని ఆశిద్దాం మరి.

మెట్ పల్లి బస్టాండ్‌లో అదనపు ప్లాట్‌ఫాంల మంజూరు కోసం కృషి

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలికోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌తో పాటు ప్రభుత్వ ఆసుపత్రిని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లోని సౌకర్యాలను పరిశీలించి, పారిశుద్ధ్య నిర్వహణపై ఆర్టీసీ అధికారులకు పలు సూచనలు చేశారు. మెట్‌పల్లి బస్టాండ్ నుంచి ప్రతిరోజూ సుమారు 20 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారని, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు బస్ ప్లాట్‌ఫాంలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ విషయమై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేస్తానని పేర్కొన్నారు. బస్టాండ్‌లో మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు తాగునీరు, కూర్చునేందుకు సౌకర్యాలు కల్పించాలని, చెత్త పేరుకుపోకుండా నిత్యం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితులు, అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. మందుల లభ్యత, ఆసుపత్రి పరిశుభ్రత, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనాన్ని పరిశీలించారు. ప్రజలకు మెరుగైన రవాణా, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరుపై అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :


విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరుపై అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బిగితే అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు.పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, శాఖ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఓపెన్ హౌస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.విద్యార్థులు విద్యతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని, పోలీస్ స్టేషన్ విధులు,



ప్రజలకు అందించే సేవలు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల బాధ్యతలను ప్రతి విద్యార్థి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని,పోలీస్ శాఖకు సంబంధించిన వివిధ అంశాలపై స్టాళ్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.నేరాల నివారణతో పాటు, జరిగిన నేరాలను త్వరగా ఛేదించడంలో సీసీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేశారు.మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం పనిచేస్తున్న షీ టీమ్స్, భరోసా కేంద్రాల సేవలు, వాటి విధుల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ గణేష్, అనిల్, రంజిత్, ఆర్.ఎస్.ఐ సాయి కిరణ్, పోలీస్ సిబ్బంది,

వల్లంపట్లలో వ్యవసాయ బావి వద్ద చోరీ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన రైతు పందిల్ల సురేష్ వ్యవసాయ బావి వద్ద గురువారం రాత్రి దొంగలు చోరీకి పాల్పడ్డారు.బావి వద్ద ఉన్న సుమారు 25 గజాల విద్యుత్ వైరు,స్టార్టర్,ఫ్యూజులను ఎత్తుకెళ్లారని రైతు పేర్కొన్నారు.శుక్రవారం ఈ విషయాన్ని గుర్తించిన రైతు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామ శివార్లలోని వ్యవసాయ బావుల వద్ద రాత్రి వేళల్లో జనసంచారం తక్కువగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడుతున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది.వల్లంపట్లతో పాటు మండలంలోని ఇతర గ్రామాల వ్యవసాయ బావుల వద్ద చోరీలు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.రాత్రి వేళల్లో పోలీసుల నిఘా పెంచి,చోరీలకు పాల్పడుతున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.వ్యవసాయ సామగ్రి చోరీల నివారణకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

వైపని అడ్డా యజమానుల సంఘం అధ్యక్షుడిగా మ్యాన రాజు



సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

పట్టణంలోని అమృతలాల్ శుక్లా కార్మిక భవనంలో ముశం రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వైపని అడ్డా యజమానుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా మ్యాన రాజు, ఉపాధ్యక్షులుగా గుంటూరు వెంకటేశం, అంబాదాస్, ప్రధాన కార్యదర్శిగా బూర మధు, సహాయ కార్యదర్శులుగా భిక్షపతి, దేవరాజు, కోశాధికారిగా బూర రవి ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా వాసం పోశెట్టి, గడ్డం నరసయ్య, ఎరువు శీను, బచ్చు శ్రవణ్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మ్యాన రాజు మాట్లాడుతూ.. వైపని కార్మికులు, అడ్డా యజమానుల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానన్నారు. పవర్‌లూమ్ యజమానులు పరిమితికి మించి బీములు పోయిస్తూ కార్మికుల ఉపాధిని దెబ్బతీస్తున్నారని, దీనిని అరికట్టేందుకు యజమానుల సంఘం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతీ వారం వేతనాలు చెల్లించాలని, నిరక్ష్యం వహిస్తే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. తన ఎన్నికకు సహకరించిన కార్మికులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

సామాన్య కార్యకర్తకు కాంగ్రెస్‌లో సముచిత గుర్తింపు

ఇల్లంతకుంట, ప్రభాతవార్తఇల్లంతకుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అంతగిరి సాహిత్య వినయ్ కుమార్‌ను ప్రభుత్వం గురువారం నియమించినట్లు సమాచారం.కాంగ్రెస్ పార్టీకిఆయనకు ఈ పదవి కట్టబెట్టినట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తూ,పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్న సాహిత్య వినయ్ కుమార్‌కు ఈ పదవి దక్కడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి,పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసినందుకు లభిస్తుందనే నమ్మకాన్ని ఈ నియామకం కలిగిస్తోందని కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.సాహిత్య వినయ్ కుమార్ నియామకంతో ఇల్లంతకుంట మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ నాయకులు,కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

భక్తిశ్రద్ధలతో అమ్మవారికి 'ఒడిబియ్యం'

వైభవంగా శ్రీశాల లక్ష్మీ మ్మ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



పట్టణంలోని శ్రీశాలలక్ష్మీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సిరిసిల్ల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మావతి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ఒడిబియ్యం, పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలకు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కళా చక్రపాణి మాట్లాడుతూ.. పద్మశాలీల ఇంటి ఆడపడుచైన పద్మావతి అమ్మవారికి ఏటా బ్రహ్మోత్సవాల వేళ ఒడిబియ్యం, నూతన పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఉదయాన్నే స్థానిక శ్రీ శివభక్త మార్కండేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, మంగళవాయిద్యాల నడుమ పద్మశాలి ఆడపడుచులు ఊరేగింపుగా శ్రీశాల ఆలయానికి చేరుకున్నారని తెలిపారు. అక్కడ వేంకటేశ్వరస్వామి, లక్ష్మీ మ్మ పద్మావతి అమ్మవార్లకు శాస్త్రోక్తంగా ఒడిబియ్యం సమర్పించినట్లు పేర్కొన్నారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన పద్మశాలి సంఘం ప్రతినిధులకు, తరలివచ్చిన భక్తులకు ఆమె అభినందనలు తెలిపారు. అలాగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న రథోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.పద్మశాలి సంఘం అధ్యక్షుడు దూడం శంకర్ మాట్లాడుతూ.. సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఏటా అమ్మవారికి ఒడిబియ్యం సమర్పిస్తున్నామని, భవిష్యత్తులోనూ స్వకుల బాంధవులు మరింత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. త్వరలోనే శ్రీ శివభక్త మార్కండేయస్వామి దేవాలయ నిర్మాణాన్ని స్వామివారి దయతో పూర్తి చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు సంఘ ప్రధాన కార్యదర్శి మండల సత్యం పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ గాజుల బాలయ్య, మోర రవి, సహాయ కార్యదర్శి దూడం శ్రీనివాస్, కోశాధికారి యేళ్ల శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షుడు సబ్బని హరీష్, మహిళా విభాగం అధ్యక్షురాలు కాముని వనిత పాల్గొన్నారు. వీరితో పాటు కౌన్సిలర్లు అడిచర్ల రూప సాయికృష్ణ, దార్ణం అరుణ లక్ష్మీ మ్మనారాయణ, మామిడాల మహేష్, ఆడెపు చంద్రకళ ప్రభాకర్, కూరపాటి శ్రీశైలం, ఇతర ప్రజాప్రతినిధులు, కుల పెద్దలు, భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

బెల్టు షాపులు మూసి వేయాలని పాలకవర్గ తీర్మాణం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని వెంకట్రావుపల్లె గ్రామంలో బెల్టు షాపులను పూర్తిగా మూసివేయాలని గ్రామ సర్పంచ్ చల్ల నవీన్ కుమార్ రెడ్డి,పాలకవర్గం శుక్రవారం తీర్మానించింది.ఈ మేరకు ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం అందజేశారు.గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ,యువత మద్యానికి దూరంగా ఉండటం,ప్రజలకు ఇబ్బందులు తొలగించడమే లక్ష్యమని తెలిపారు.మద్యం విక్రయదారులు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనగోని అవినాష్ గౌడ్,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

టీ బీ రహిత భారత్ లక్ష్యంగా వైద్య శిబిరం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



క్షయ వ్యాధి రహిత భారత్ లక్ష్యంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత ఛాతీ ఎక్స్ రే శిబిరాన్ని నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమా అగ్రవాల్,జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏంజెలినా ఆల్ఫ్రెడ్ ఆదేశాల మేరకు గాలిపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా 65 మందికి ఛాతీ ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు.క్షయ వ్యాధి అనుమానితులుగా గుర్తించిన ముగ్గురికి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కట్ట రమేష్,గ్రామ సర్పంచ్ బద్దం శేఖర్‌రెడ్డి,పర్యవేక్షకుడు జవహర్,క్షయ వ్యాధి పర్యవేక్షకులు జేత్య,మహిపాల్,గంగాధర్,ఎక్స్ రే సాంకేతిక నిపుణుడు బాలు,ఐసీటీసీ కౌన్సిలర్ గంగయ్య,జిల్లా చాంపియన్ నాగరాజు,ఏఎన్ఎం కవిత,ఆశా కార్యకర్తలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వంశీకను అభినందించిన కేటీఆర్



ముస్తాబాద్ ప్రభాత వార్త

:జాతీయ స్థాయి క్రికెట్ ఎంపిక అయిన చిప్పల గ్రామానికి చెందిన గుడెపు వంశీకను తెలంగాణ భవన్ లో శుక్రవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందించారు .ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ వంశీక క్రికెట్ లో జాతీయ స్థాయిలో రాణించి మన సిరిసిల్ల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు .క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న గ్రామీణ ప్రాంత విద్యార్థినులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని , వంశీకకు అన్ని విధాల అండగా నిలుస్తామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు కెప్టెన్ గా నాయకత్వం వహించిన వంశీకకు తెలంగాణ తరఫున తన ప్రతిభను చాటాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమములో చిప్పల పెల్లి మాజీ సర్పంచ్ గాడిచర్ల దేవయ్య ,బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకట స్వామి, గూడూరు మాజీ సర్పంచ్ వెంకట నర్సింగ రావు ,రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

క్షకభట నిలయములో ఓపెన్ హౌస్ కార్యక్రమం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రూరల్ సి ఐ నాగేశ్వర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే రోజువారీ విధులు,వివిధ చట్టాలు,నేరాల దర్యాప్తులో ఫింగర్ ప్రింట్ డివైస్ వినియోగం,సీసీ కెమెరాల ప్రాముఖ్యత,ట్రాఫిక్ నిబంధనలు మరియు సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పోలీసుల విధులు,నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం గురించి తెలుసుకున్నారు. ప్రజల రక్షణ,శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్రను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేంద్రాచారి,సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

నరసింహులపల్లిలో ఖేత్ బచావో అభియాన్ అవగాహన సదస్సు

వరి సాగును తగ్గించి..

ఆరుతడి పంటలు వేయాలి..

మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి పిలుపు

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నరసింహులపల్లి గ్రామ పంచాయతీలో గురువారం ఖిఖేత్ బచావో అభియాన్ఖి అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎడ్ల సృజన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎన్. తిరుపతి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు పలు కీలక సూచనలు చేశారు. అక్టోబర్ 22 నుండి నవంబర్ 30 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని, రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ, జీవ ఎరువుల వాడకం పెంచాలని కోరారు. నేల సంరక్షణ కోసం పంట మార్పిడి, అంతర పంటలు సాగు చేయాలని, వరి కొయ్యలను కాల్చకుండా భూమిలో కుళ్ళింపజేయాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గాయని, కావున రైతులు పూర్తిగా వరి నాట్లు



వేయకుండా బావుల్లోని నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు.పెసర్లు, మినుములు, సజ్జలు, జొన్నలు, చిరుధాన్యాలు, కూరగాయలు, పొద్దుతిరుగుడు, వేరుశనగ, నువ్వులు, కుసుమ పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ప్రోత్సాహం ఉన్న ఆయిల్ పామ్ సాగు చేవడితే అధిక లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. నీటిని దాచుకోవడానికి రైతులు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, దీనికోసం క్షేత్రసహాయకుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లేశం, వార్డు సభ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారులు అయ్యోరీ వినోద్, పాదం ప్రవళిక, ఉద్యానవన విస్తరణ అధికారి భూక్యా రాజేష్, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా పొన్నం శ్రీనివాస్

చిగురుమామిడి, ప్రభాత వార్త :

భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధిగా చిగురుమామిడి గ్రామానికి చెందిన పొన్నం శ్రీనివాస్ నియామకం అయినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఆశీస్సులతో, తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ కు పొన్నం శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకానికి సహకరించి, ప్రోత్సాహం అందించిన సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఖమ్మం వెంకన్న, కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ ప్రవీణ్ రావు, హుస్నాబాద్ నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, మాజీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీజేపీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు దుర్శెట్టి సంపత్, బీజేపీ చిగురుమామిడి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



పొన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై పార్టీ ఉంచిన నమ్మకాన్ని బాధ్యతగా భావిస్తూ, పార్టీ సీనియర్ నాయకుల మార్గదర్శకత్వంలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తానని, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేస్తూ కార్యకర్తలకు అండగా ఉంటానని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని వెల్లడించారు.

బైక్‌ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

తండ్రీ కొడుకులకు గాయాలు ..

డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

కొడిమ్యాల, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు బస్టాండ్ ఆవరణంలో శుక్రవారం ఉదయం ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో తండ్రీకొడుకులకు గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం సుమారు 7 గంటల ప్రాంతంలో జగిత్యాల నుంచి కరీంనగర్‌కు వెళ్తున్న జగిత్యాల డిపోకు చెందిన సూపర్ లగ్జరీ ఆర్టీసీ బస్సు (గిళీ210109) పూడూరు బస్టాండ్ ఆవరణంలోకి వచ్చింది. అదే సమయంలో మధ్యప్రదేశ్‌కు చెందిన హీరాలాల్ (33), తన నాలుగేళ్ల కుమారుడు సంస్కార్‌తో కలిసి టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై రోడ్డు దాటుతుండగా, బస్సు వారిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వాహనంపై నుంచి రోడ్డుపై పడిన తండ్రీకొడుకులకు రక్తగాయాలయ్యాయి. ప్రస్తుతం హీరాలాల్ పూడూరులో పానీపూరీ బండి నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బస్సు డ్రైవర్ ముత్యాల గాంధీ తండ్రి లక్ష్మణ్ బస్సును అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ హీరాలాల్ భార్య పూనం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు కొడిమ్యాల పోలీసులు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు కొడిమ్యాల ఎస్సై ఏ. నరేష్ కుమార్ వెల్లడించారు.

విద్యార్థులకు అల్పాహారంతో చదువుపై మరింత శ్రద్ధ

జిల్లా విద్యాధికారి విజయ్ కుమార్..

మానకొండూర్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేపట్టిన సీఎం అల్పాహార పథకం తో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చదువుపై మరింత శ్రద్ధ చూపనున్నారని జిల్లా విద్యాధికారి విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మానకొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలల్లో, మోడల్ స్కూల్ లో ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని జిల్లా విద్యాధికారి విజయ్ కుమార్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు మానకొండూరు మండలంలోని 56 ప్రభుత్వ స్కూల్స్, ప్రభుత్వ కళాశాల ల్లో నేటి నుండి ప్రతిరోజు ఉదయం అల్పాహార కార్యక్రమాన్ని ఆయా గ్రామాల సర్పంచ్, ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారం భించడం జరిగిందని తెలిపారు. మండలంలో 56 ప్రభుత్వ పాఠశాలు, ప్రభుత్వ కళాశాలలో 3480 మంది విద్యార్థులకు మెనూ ప్రకారం (ఇడ్లీ, పూరి, బోండా) అల్పాహారాన్ని అందిస్తూ, వారంలో నాలుగు రోజులు పాలను విద్యార్థులకు అందించనున్నట్లు తెలిపారు. అల్పాహార పథకంతో విద్యార్థులకు పోషకాహారం అందడంతో పాటు వారి ఆరోగ్యం, శారీరక ఎదుగుదల అభ్యాసన సామర్థం మెరుగుపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఆదర్శ శాతం పెరగడంతో పాటు పాఠశాలల విద్యార్థుల నమోదు సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులతో కలిసి అధికారులు అల్పాహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రా పెళ్లి శ్రీనివాస్, ప్రధానో పాధ్యాయులు డి. శ్రీనివాస్, పి జ్యోతి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి జీవన్ రెడ్డి ఆర్థిక సాయం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన నలువాల నరేష్ ప్రమాదవశాత్తు గాయపడి పట్టణంలోని కేవీఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి అతడిని పరామర్శించారు.ఈ సందర్భంగా నరేష్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి మెరుగైన వైద్య చికిత్స అందించి,త్వరగా కోలుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు.అనంతరం నరేష్ వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్య క్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్ రావు,నరేష్ గౌడ్,సర్పంచ్ స్వామిండ్డి, మహేష్,శ్రీరాముల గంగాధర్,కొక్కుల గంగాధర్, కాటిపల్లి రాజశేఖర్ రెడ్డి,వంశీ,దరి,చంద్రయ్య, రాజశేఖర్,గణేష్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పంట వ్యర్థాలను కాల్చొద్దు.. భూమిలోనే కలియ దున్నాలి!..

రైతులకు సాగు భూమి సంరక్షణపై అవగాహన



కొడిమ్యాల, ప్రభాతవార్త: పంట కోతల అనంతరం పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలోనే కలియదున్నడం ద్వారా నేలలో భూసారాన్ని పెంపొందించుకోవచ్చని జిల్లా డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఆత్మ) జాన్ సుధాకర్ రైతులకు సూచించారు. కొడిమ్యాల మండలంలోని పూడూరు రైతు వేదికలో గురువారం నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. అనంతరం సాగు భూమి సంరక్షణలో భాగంగా నిర్వహిస్తున్న ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాన్ సుధాకర్ మాట్లాడుతూ పంట కోతల తర్వాత పొలాల్లో మిగిలిపోయే వ్యర్థాలను తగులబెట్టడం వల్ల నేలలోని సేంద్రియ పదార్థాలు, సూక్ష్మజీవులకు నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. పంట వ్యర్థాలను భూమిలోనే కలియదున్నడం ద్వారా నేల సారాన్ని పెంచుకోవడంతోపాటు భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. రైతులు పర్యావరణహిత సాగు పద్ధతులను అనుసరిస్తూ భూసార పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు రాజేష్, శ్రీలత, తేజస్విని, రైతులు పాల్గొన్నారు.

యూసిఎఫ్ ప్రాజెక్టు ప్రక్రియ వేగవంతం చేయాలి

కన్సల్టెన్సీ ప్రతినిధులతో సమీ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకం కింద నగరంలో చేపట్టబోయే అభివృద్ధి పనుల ప్రక్రియను వేగవంతం చేయాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ కన్సల్టెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయం నుండి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. యూసీఎఫ్ పథకం పరిధిలో చేపట్టబోయే వివిధ ప్రాజెక్టుల ప్రతిపాదనలు, సాంకేతిక అనుమతులు, టెండర్ల ప్రక్రియల తదితర అంశాలపై చర్చించి, ఏజెన్సీ ప్రతినిధులకు సూచనలు, ఆదేశాలు జారీ



చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అర్బన్ చాలేంజ్ ఫండ్ పథకంలో రూపొందించిన ప్రాజెక్టుల ప్రతిపాదనల ప్రక్రియను వేగవంతం చేసి, అభివృద్ధి పనులు చేపట్టేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లు, వరద మురుగు నీటి కాలువల నిర్మాణ అభివృద్ధికి సంబంధించిన రెండు కీలక డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టుల ప్రాసెస్ వేగవంతం చేయాలని ఆదేశించారు. సాంకేతిక అనుమతులు, టెండర్ ప్రక్రియ నిమిత్తం ఈఎన్సీ కార్యాలయానికి పంపించి ప్రాజెక్టుల పనులు త్వరగా చేపట్టేలా చర్యలు తీస్కోవాలని సూచించారు. తుది నివేదికను జాప్యం చేయకుండా త్వరితగతిన సమర్పించాలని కన్సల్టెన్సీ ప్రతి నిధులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించే దిశగా త్వరలోనే పనులు ప్రారంభం చేసేలా చర్యలు చేపట్టాలని ఏజెన్సీ ప్రతినిధులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో నగరపాలక సంస్థ డీఈ దేవేంధర్, సంబంధిత ప్రాజెక్ట్ ఏజెన్సీ ప్రతినిధులు, కన్సల్టెన్సీ నిపుణులు పాల్గొన్నారు.

అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ఆదివారం 20 కి.మీ సైకిల్ ర్యాలీ

పోస్టర్, రూట్ మ్యాప్‌లను ఆవిష్కరించిన సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల అక్టోబర్ 25వ తేదీ ఆదివారం రోజున నిర్వహించబోయే సైకిల్ ర్యాలీకి సంబంధించిన పోస్టర్, రూట్ మ్యాప్‌లను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఆదివారం ఉదయం ఈ సైకిల్ ర్యాలీ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమవుతుందని సీపీ తెలిపారు. పరేడ్ గ్రౌండ్ నుండి మొదలై బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోటలోని పొన్నం కాంప్లెక్స్, కెమిస్ట్ భవన్ మీదుగా సాగి, ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద యూ టర్న్ తీసుకుంటుంది. అనంతరం కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, నాఖా చౌరస్తా, బోట్ చౌరస్తా, కమాన్ చౌరస్తా, తిరిగి బస్టాండ్ సర్కిల్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా ప్రయాణించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద ముగుస్తుందని ఆయన వివరించారు. ఈ సైక్లింగ్ ర్యాలీ నగరంలో దాదాపు 20 కిలోమీటర్ల మేర జరగనుందని సీపీ పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ పోలీస్ అమరవీరుల వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో, కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం కోరారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీసులకు వ్యాసరచన పోటీలు

పోలీసు కమీషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో శుక్రవారం నాడు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్‌లోని పోలీసు అధికారులు, సిబ్బందికి రెండు కేటగిరీలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు.కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని అప్ర కన్వెన్షన్ హాలు నందు జరిగిన ఈ పోటీలలో పోలీస్ కానిస్టేబుల్ నుండి ఏఎస్సై వరకు గల సిబ్బందికి ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు పోలీసుల నుండి ఎటువంటి సేవలు ఆశిస్తారు. లేదా "పోలీసు అధికారుల జీవితాలలో సోషల్ మీడియా పాత్ర దాన్ని వ్యసనాన్ని ఆదిగమించి వ్యక్తిగత సామాజిక ప్రయోజనాలకోసం సద్వినియోగం చేసుకోవడం ఎలా " అనే అంశంపై,ఎస్సై ఆపై స్థాయి అధికారులకు "పౌరుల మన్ననలు పొందడానికి పోలీసులు చేయవలసిన కృషి" లేదా "నేల స్థాయిలో పోలీసింగ్ బలోపేతం చేయడం" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కమీషనరేట్‌కు చెందిన అన్ని పోలీసు స్టేషన్లు, విభాగాల నుండి మొత్తం 90 మంది పోలీసులు ఈ పోటీలో పాల్గొన్నారు.



కరీంనగర్‌ను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, ప్రభాతవార్త :

విద్యార్థులు, యువత భవిష్యత్తును మత్తు పదార్థాలు ఛిద్రం చేయకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లాను డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, నిరంతర నిఘా, విస్తృత తనిఖీలు, అవగాహన కార్యక్రమాలతో పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, వినియోగంపై ఏమాత్రం నిరక్ష్యం వహించవద్దని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, డీఆర్వో స్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు నమోదైన కేసులు, నిర్వహించిన తనిఖీలు, మత్తు పదార్థాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, బాధితులకు అందిస్తున్న వైద్య సేవలపై కలెక్టర్ సమీక్షించారు.

యువత భవిష్యత్తుకు మత్తు పదార్థాలు ముప్పు

డ్రగ్స్‌కు అలవాటుపడితే ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా ఆలోచనా శక్తి క్షీణించి, వ్యక్తిగత జీవితం, కుటుంబం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మత్తు పదార్థాల ఆకర్షణకు లోనుకాకుండా విద్యాసంస్థల స్థాయి నుంచే నిరంతర అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి మాదకద్రవ్యాల దుష్పరిణామాలను వివరించాలన్నారు. విద్యార్థుల్లో చైతన్యం పెంచేందుకు పాఠశాలల్లో ప్రహరీ క్లబ్‌ల ఏర్పాటు చేస్తున్నట్లు విద్యాశాఖ అధికారులు సమావేశంలో వివరించారు.

సరఫరాదారులపై నిరంతర నిఘా

డ్రగ్స్ సరఫరా చేసే వ్యక్తులు, విక్రయదారులు, వినియోగదారులను గుర్తించేందుకు పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యాసంస్థలు, మెడికల్ షాపులు, బస్టాండ్ల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి మత్తు పదార్థాలు చేరకుండా తనిఖీలు ముమ్మరం చేయాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం సేకరించి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

చాక్లెట్ల రూపంలో గంజాయి.. అప్రమత్తంగా ఉండాలి

సాధారణ చాక్లెట్ల ముసుగులో గంజాయి చాక్లెట్లను విక్రయించే ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని అధికారులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఇటీవల కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద బీహార్ కార్మికులకు అందించేందుకు తీసుకొచ్చిన 168 గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకుని, సంబంధిత వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ దుర్గాభవాని వివరించారు. ఈ కేసు వివరాలను కలెక్టర్, పోలీస్ కమిషనర్‌కు తెలియజేశారు.

చాక్లెట్ల పేరుతో గంజాయి విక్రయించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. పిల్లలు, యువతకు తెలియకుండా ఇలాంటి మత్తు పదార్థాలు చేరే ప్రమాదం ఉన్నందున తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా మత్తు పదార్థాల విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా ఎక్సైజ్ అధికారులకు తెలియజేయాలని అధికారులు కోరారు.

బాధితులకు చికిత్స, కౌన్సెలింగ్

మత్తు పదార్థాలకు బానిసైన వారిని గుర్తించి, వారిని నేరస్థులుగా చూడకుండా అవసరమైన వైద్య చికిత్స, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ అడిక్షన్ సెంటర్లు, పునరావాస కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించడంతో పాటు, ఇప్పటికే వాటికి బానిసైన వారు సాధారణ జీవనంలోకి తిరిగి వచ్చేలా సహకరించాలని సూచించారు.

డ్రగ్స్ రహిత కరీంనగర్ లక్ష్యాన్ని సాధించేందుకు పోలీసు, ఎక్సైజ్, విద్యా, వైద్య ఆరోగ్యశాఖలతో పాటు అన్ని ప్రభుత్వ విభాగాలు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. యువత భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేసి, మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

కరీంనగర్ వార్త

శ్రీ చైతన్య స్కాలర్‌షిప్ టెస్ట్2027

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :



పేద, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఫీజు రాయితీతో కూడిన కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు శ్రీ చైతన్య ।।గిరినిని !! వినినిగి అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 1, 2026న ఖిస్కాలర్‌షిప్ టెస్ట్2027ఖి నిర్వహించనున్నట్లు శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత యు. రమేష్ రెడ్డి తెలిపారు. కరీంనగర్‌లోని క్రిస్టియన్ కాలనీ వద్ద గల వై.ఎన్.రావు కాంప్లెక్స్‌లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్రోచర్‌ను ఆవిష్కరించారు.

ఉచిత / రాయితీ విద్య:

ఈ పరీక్షలో సాధించిన ప్రతిభ మార్కుల ఆధారంగా విద్యార్థులకు 100శాతం వరకు ట్యూషన్ ఫీజు రాయితీ అందించనున్నట్లు వెల్లడించారు.

ప్రతిభా బహుమతులు: పరీక్షలో మొదటి ర్యాంక్ సాధించిన విద్యార్థికి ల్యాప్‌టాప్, 2 నుండి 10వ ర్యాంకు వరకు వచ్చిన విద్యార్థులకు ట్యాబ్‌లను బహుమతిగా ప్రదానం చేయనున్నారు.

లక్కీ డ్రా కానుకలు: పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికీ ప్రోత్సాహకంగా లక్కీ డ్రా నిర్వహించి మొదటి బహుమతిగా ఎల్ఈడీ టీవీ, రెండో బహుమతిగా సైకిల్, మూడో బహుమతిగా మొబైల్ ఫోన్ అందజేస్తామని తెలిపారు.

నవంబర్ 1న ఉదయం 10.00 గంటల నుండి 11.30 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. పరీక్షా కేంద్రాల వివరాలను అక్టోబర్ 31వ తేదీలోపు విద్యార్థులకు తెలియజేస్తారు.

రిజిస్ట్రేషన్, సంప్రదింపుల వివరాలు:

ఆన్‌లైన్ లింక్:

https://bit.ly/SCJCIITJEENEETScholarshipTest2027

ఫోన్ నంబర్లు: 98485 87584, 99123 49038, 9000993705, 98490 72929 ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, జూనియర్ కళాశాల డీన్ జగన్ మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్స్, ఏజియమ్ శ్రీనివాస్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ అవివేకం

కౌశిక్ రెడ్డిపై ప్రణవ్ బాబు ఫైర్

153 మందికి రూ. 53 లక్షల చెక్కుల ప్రదానం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త

:ప్రభుత్వం మంజూరు చేసే చెక్కులను ముఖ్యమంత్రి ఫోటో లేకుండా పంపిణీ చేయడం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అవివేకానికి నిదర్శనమని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోషల్ మీడియాలో అబద్ధపు ప్రచారాలు చేయడం తప్ప, కౌశిక్ రెడ్డి ఈ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. శుక్రవారం హుజురాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రణవ్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాలకు చెందిన 153 మంది లబ్ధిదారులకు రూ. 53 లక్షల విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో నిజమైన ఖిఇందిరమ్మ రాజ్యంఖి నడుస్తోందని, పేదల కష్టాలను తీర్చే ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ నిలిచిందని ఆయన కొనియాడారు. ఎలాంటి వివక్ష లేకుండా, కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలను చేరవేస్తున్నామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ, అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని స్పష్టం చేశారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, జిల్లా అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్ గౌడ్, చెల్పూర్ మాజీ సర్పంచ్ పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ సంపత్ కుమార్, కమలాపూర్ మార్కెట్ చైర్మన్ తవుటం ఝాన్సీ రవీందర్, కౌన్సిలర్లు ఖాలీద్ హుస్సేన్, సందమల్ల పుణ్య బాబు, సొల్లు సునీత బాబు, కాంగ్రెస్ జిల్లా చేనేత సెల్ అధ్యక్షులు బండారి సదానందం, కమలాపూర్ మండల అధ్యక్షులు వాసాల శ్రీనివాస్, వీణవంక మండల అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, హుజురాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, సైదాపూర్ మాజీ సర్పంచ్ కొండ గణేష్, నాయకులు కాజీపేట శ్రీనివాస్, చింత శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు, మండల మహిళా అధ్యక్షురాలు పుల్ల రాధ, యూత్ మహిళా అధ్యక్షురాలు గోస్కుల నాగమణి, మహిళా నాయకురాలు మొలుగు రాధ, నాయకులు అశ, ఇమ్రాన్, నరెడ్ల వినోద్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళా సర్పంచులకు ప్రతిష్టాత్మక శిక్షణ

సర్పంచ్ పతులఖికు నో ఎంట్రీ.

.!హుజురాబాద్/జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల నుంచి ఎంపిక చేసిన 100 మంది మహిళా సర్పంచులకు హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం లో ప్రతిష్టాత్మక శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. అక్టోబర్ 22 నుంచి 24వ తేదీ వరకు మూడు రోజుల పాటు "సమాచార హక్కు గ్రామసభ నిర్వహణ సామర్థ్య పెంపు" అనే అంశంపై ఈ శిక్షణ జరగనుంది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా నుంచి ముగ్గురు మహిళా సర్పంచులు ఎంపికయ్యారు. వీరిలో హుజురాబాద్ మండలం చెల్పూర్ సర్పంచ్ కస్తూరి వంతడుపుల, వెసైదాపూర్ మండలం పెర్కపల్లి సర్పంచ్ పోతరాజు బబిత, చొప్పదండి మండలం చకుంట సర్పంచ్ పురం మాధవి ఉన్నారు. చెల్పూర్ సర్పంచ్ ఎంపిక పై ప్రణవ్ బాబు హర్షం....జిల్లా నుంచి ఎంపికైన ముగ్గురిలో హుజురాబాద్ మండలం చెల్పూర్ సర్పంచ్ వంతడుపుల కస్తూరి ఒకరు. ఉన్నత విద్యావంతురాలిగా, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండే చురుకైన సర్పంచ్‌గా ఆమెకు మంచి గుర్తింపు ఉంది. రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మక శిక్షణకు ఆమె ఎంపిక కావడం పట్ల హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, ఇతర డివిజన్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. భర్తల జోక్యానికి చెక్...మహిళా ప్రజాప్రతినిధుల్లో స్వయం సాధికారత, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిక్షణ సాగుతోంది. ఈ క్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కీలక ఉత్తర్వులు జారీ చేశారు. శిక్షణకు హాజరయ్యే మహిళా సర్పంచుల వెంట వారి భర్తలు (సర్పంచ్ పతులు) ఎట్టి పరిస్థితుల్లోనూ రాకూడదని స్పష్టం చేశారు.చాలా గ్రామాల్లో మహిళలు సర్పంచులుగా ఉన్నప్పటికీ వారి భర్తలే పెత్తనం చలాయిస్తున్నారన్న విమర్శల నేపథ్యంలో, భర్తలను అనుమతించకపోవడం వల్ల మహిళలు స్వతంత్రంగా చట్టాలపై అవగాహన పెంచుకుని గ్రామంలో సొంతంగా



నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ లభిస్తుంది. బాలిక, మహిళల రక్షణపై ప్రత్యేక అవగాహన..సమాచార హక్కు చట్టం, గ్రామసభ నిర్వహణతో పాటు.. మహిళా సర్పంచులు, స్థానిక గ్రామాలలోని బాలికలు, మహిళల రక్షణకు సంబంధించిన కీలక అంశాలను కూడా ఈ శిక్షణలో ప్రత్యేకంగా చేర్చారు. రాజకీయాల్లో మహిళలు ఎదుర్కొనే సవాళ్లు, బెదిరింపులను ఎలా ధైర్యంగా ఎదుర్కోవాలో, మహిళా రక్షణ చట్టాలను ఎలా వాడుకోవాలో ఇందులో దిశానిర్దేశం చేయనున్నారు. ముఖ్యంగా బాలికలపై అఘాయిత్యాలు జరిగిన, మహిళలపై దాడులు జరిగిన, ఏదైనా ఆపద వచ్చినా తక్షణమే ఎవరిని సంప్రదించాలి అనే దానిపై ప్రత్యేక అవగాహన కల్పిస్తారు. అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్లు 112 లేదా 100 కు డయల్ చేయడం, మహిళల హెల్ప్‌లైన్ 181 సేవలను వినియోగించుకోవడం, స్థానిక పోలీస్ షీ టీమ్స్ ను ఎలా ఆశ్రయించాలి అనే విషయాలను సర్పంచులకు వివరిస్తారు. అలాగే ఆన్‌లైన్ , ఫోన్ ద్వారా వేధింపులకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కి ఫిర్యాదు చేసే విధానాన్ని సైతం తెలియజేస్తారు. తద్వారా వారు డమ్మీ సర్పంచులుగా కాకుండా, తమను తాము రక్షించుకుంటూ బాధ్యత గల సర్పంచులుగా, గ్రామాలలో తోటి మహిళలకు అండగా నిలిచే నిఖార్సైన ప్రజా నాయకురాలుగా ఎదిగేందుకు ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుంది. శుక్రవారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో డ్రగ్స్ (మత్తు రహిత) గ్రామాలుగా తీర్చిదిద్దడానికి గంజాయి, ఖైనీ, గుట్కా లాంటి మత్తు పదార్థాలను గ్రామాలలో విక్రయించకుండా వాటిని ఎలా అరికట్టాలో చెల్పూర్ సర్పంచ్ కస్తూరి సమావేశంలో వివరించిన తీరు అధికారులను, తోటి సర్పంచులను ఎంతగానో ఆకట్టుకుంది.

ఎర్రబెల్లి సంపత్ రావును ఘనంగా సన్మానించిన బిజెపి శ్రేణులు

పార్టీ నాయకత్వం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా...

..బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

కార్యకర్త స్థాయి నుండి మొదలైన ఆయన రాజకీయ ప్రస్థానం బీజేవైఎం మండల అధ్యక్షుడిగా,బీజేపీ మండల అధ్యక్షుడిగా మూడుసార్లు నిర్వహించిన బాధ్యతలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా సేవలు, జిల్లా కార్యదర్శి పదవి.. ఇలా వివిధ స్థాయిల్లో పనిచేసిన సంపత్ రావు ఇప్పుడు జిల్లా ఉపాధ్యక్షుడిగా మూడోసారి బాధ్యతలు చేపట్టడం ఆయన రాజకీయ ప్రస్థానంలో మరో ముందడుగుగా నిలిచింది. గండ్రపల్లి గ్రామానికి చెందిన నాయకుడిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం జిల్లా స్థాయి పార్టీ బాధ్యతల వరకు చేరడం విశేషంగా నిలుస్తోంది.3వ సారి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకమైన సంపత్ రావును జమ్మికుంట బిజెపి శ్రేణులు ఘనంగా సన్మానించారు.మండల స్థాయిలో తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించిన సంపత్ రావుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేసే అవకాశం లభించింది. రాష్ట్ర స్థాయి బాధ్యతల అనంతరం కరీంనగర్ జిల్లా బీజేపీ కార్యదర్శిగా పనిచేశారు. .జిల్లా ఉపాధ్యక్షుడిగా మూడోసారి అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి



ఎర్రబెల్లి సంపత్ రావు కృతజ్ఞతల.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సంపత్ రావు తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడీ మల్లేష్, తూర్పాటి శంకర్, ఇల్లందకుంట మండలం మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, కోరె రవిందర్,కొమ్ము అశోక్ మేక సుధాకర్ రెడ్డి పల్లపు రవి,గుర్రం పరుశురాం, గట్టు సాయిరాం,మోత స్వామి ఇటుకాల స్వరూప, ఎదలా పురం అశోక్, మోడెం రాజు, లోకిని రాజేష్,, కడెం సతీష్, ఉడుగుల మహేందర్, పోడేటి అనిల్,ఏగ్గటి హరీష్, చెంద్రమౌళి, బొజ్జ శరత్, కనుమల్ల లక్ష్మ, లల్లు, పసునూటి శివ, లకిడే రాజు, గడ్డం శ్రీ వర్మ కొండ శ్రావణ్, పల్ల బోయిన పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

నాగంపేటలో రెండు ఎద్దుల చోరీ.. కేసు నమోదు.

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం నాగంపేట గ్రామంలో రెండు ఎద్దులు చోరీకి గురయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కామ ప్రశాంత్ ఈ నెల 22న రాత్రి తన రెండు ఎద్దులకు మేత వేసి పశువుల కొట్టంలో కట్టివేసి ఇంటికి వెళ్లాడు. రాత్రి 10 గంటల సమయంలో మరోసారి ఎద్దులకు మేత వేసి తిరిగి వచ్చి నిద్రపోయాడు. 23వ తేదీ తెల్లవారుజామున 3 గంటల సమయంలో పశువుల కొట్టం వద్దకు వెళ్లి చూడగా రెండు ఎద్దులు కనిపించలేదు. గుర్తుతెలియని వ్యక్తులు ఎద్దులను అపహరించినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

భూ భారతి రీ సర్వేకు రైతులు సహకరించాలి




హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఖిభూ భారతిఖి రీ సర్వే ప్రక్రియకు రైతులందరూ అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని పలువురు అధికారులు విజ్ఞప్తి చేశారు. హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం భూ భారతి రీ సర్వే కార్యక్రమంపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు రైతులనుద్దేశించి మాట్లాడుతూ... భూముల రీ సర్వే వల్ల భవిష్యత్తులో చేకూరే ప్రయోజనాలను, రికార్డుల పారదర్శకతను వివరించారు. పకడ్బందీగా జరిగే ఈ సర్వేతో సరిహద్దు సమస్యలు తొలగిపోయి రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న ఈ క్షేత్రస్థాయి పనికి ప్రతి ఒక్క రైతు బాధ్యతగా సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏడి కిషన్ రావు, హుజురాబాద్ ఆర్డీవో నాయక్‌వాడి జలకుమారి, డిఐ వెంకటరత్నం, తహశీల్దార్ జక్కని నరేందర్, తుమ్మనపల్లి గ్రామ సర్పంచ్ అన్నాడి మాధవి, మాందాడిపల్లి సర్పంచ్ వేల్పుల విజయ, పంచాయతీ కార్యదర్శి బుర్ర విజయ్ కుమార్, జీపీవో నేరెళ్ల అనూష, కారోబార్ మధుకర్ రెడ్డితో పాటు వార్డు సభ్యులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి ఎల్ ఓ సి అందించిన ఎమ్మెల్సీ బల్మూరి

వీణవంక, ప్రభాత వార్త



:వీణవంక మండలము దేశాయిపల్లి గ్రామానికి చింతిరెడ్డి బుచ్చమ్మ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది.ఆమెకు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం రెండు లక్షల 25 వేల రూపాయలను వీణవంక మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి సహకారంతో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మంజూరు ఇప్పించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు.కాగా మానవతా దృక్పథంతో స్పందించి ఎల్ ఓ సి ఇప్పించిన ఎమ్మెల్సీకి బుచ్చమ్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

పెద్దపల్లి వార్త

పత్తి పంట నష్టంపై విచారణ జరిపించి పరిహారం అందించాలి

- జిల్లా వ్యవసాయ అధికారికి రైతు కుంటూరి రాజయ్య వినతి - బయో పెస్టిసైడ్స్ పిచికారీతో పంట దెబ్బతిందని ఫిర్యాదు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి మండలం బాలరాజుపల్లె గ్రామంలో ఎస్కే రెడ్డి కంపెనీకి చెందిన బయో పెస్టిసైడ్స్ పిచికారీ చేసిన అనంతరం తన పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని రైతు కుంటూరి రాజయ్య తెలిపారు. తనకున్న 2 ఎకరాల 20 గుంటల పత్తి పంటలో దోమ ఉధృతి పెరగడంతో ఈ నెల 4న జూలపల్లి కేంద్రంలోని శ్రీ రామాంజనేయ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ దుకాణంలో బిల్లు నంబర్ 792 ద్వారా 'వజ్రం', 'ప్రెసిడెంట' మందులను కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. దుకాణ యజమాని సూచన మేరకు పిచికారీ చేయగా మొక్కలు ఎర్రబారి పంట దెబ్బతిన్నట్లు వెల్లడించారు. కంపెనీ ప్రతినిధి పరిశీలించినా, అధికారులు తిరిగి వచ్చి పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంటను పరిశీలించి నష్టాన్ని అంచనా వేయడంతో పాటు మందుల నాణ్యత, బ్యాచ్ వివరాలు, లేబుల్ సూచనలపై విచారణ జరపాలని జిల్లా వ్యవసాయ అధికారికి సమర్పించిన వినతిపత్రంలో కోరారు. విచారణలో బాధ్యత వహించాల్సిన వారిని గుర్తించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటూ నష్టపరిహారం అందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



అంబులెన్స్ దారికి అడ్డంకులెన్నో..

- రూ.6 కోట్ల అభివృద్ధి పనుల పరిశీలన
- విద్యుత్తు అధికారులకు మేయర్ ఆదేశాలు



గోదావరిఖని ,ప్రభాత వార్త:

అత్యవసర సమయాల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు సులువుగా వెళ్లేందుకు రహదారులపై అడ్డంకులను తొలగించాలని రామగుండం నగర మేయర్ అధికారులను ఆదేశించారు. 49వ డివిజన్‌లో శుక్రవారం ఆయన పర్యటించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. శారదానగర్‌లో విద్యుత్తు స్తంభాలు, తీగల ఏర్పాటులో ఉన్న సమస్యలను గుర్తించి ఎన్‌పీడీసీఎల్ అధికారులను పిలిపించారు. అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు. విద్యుత్తు తీగలపై పడే ప్రమాదం ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని ఆదేశించారు. సీఎస్ఆర్ నిధులతో సుమారు రూ.6 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ప్యాకేజీ పనుల్లో భాగంగా మార్కండేయ కాలనీ ఫైర్ స్టేషన్ పక్క నుంచి శారదానగర్ వాటర్ ట్యాంక్ ప్రహరీ గోడ వెంబడి ప్రధాన రహదారి వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులను మేయర్ పరిశీలించారు. ఈ మార్గం ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ప్రధాన రహదారులకు అనుసంధానంగా ఉండటంతో ప్రాధాన్యం సంతరించుకుంది. రహదారిని 30 అడుగుల మేర విస్తరించి, 20 అడుగుల వెడల్పుతో సీసీ రోడ్డు నిర్మించాలని అధికారులకు సూచించారు. అత్యవసర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా రోడ్డుపైకి వచ్చిన ఇంటి ర్యాంపులను తగ్గించుకోవాలని స్థానికులకు సూచించారు. శారదానగర్‌లో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసినా తీగలు బిగించకపోవడాన్ని మేయర్ గుర్తించారు. వెంటనే విద్యుత్తు అధికారులను పిలిపించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారుల విస్తరణ, నిర్మాణ పనులకు అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను పక్కకు తరలించాలని కోరారు. మార్కండేయ కాలనీ రోడ్డు జంక్షన్ విస్తరణ పనులను పరిశీలించిన ఆయన.. లోతట్టు ప్రాంతాన్ని మట్టితో నింపి చదును చేసేందుకు అడ్డుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే తరలించాలని సూచించారు. శారదానగర్‌లో పలు చోట్ల పేరుకుపోయిన చెత్తను మేయర్, ప్రజాప్రతినిధులు శ్రమదానం ద్వారా తొలగించారు. అభివృద్ధి పనులతో పాటు పారిశుద్ధ్య నిర్వహణపైనా దృష్టి సారించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, స్థానిక కార్పొరేటర్ సాగి సంతోష్‌రావు, కార్పొరేటర్లు గట్ల రమేష్, డేవిడ్ రాజు, ఏడీఈ గుండు శ్రీనివాస్, ఇన్‌చార్జి అసిస్టెంట్ సిటీ ప్లానర్ నవీన్, నాయకులు తిప్పారపు శ్రీనివాస్, కృపాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



వరి సాగు తగ్గించి ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

- పాలకుర్తి మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు సూచన - కన్నాల గ్రామ శివారులో పామాయిల్ తోట సందర్శన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ వరి సాగును తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, ఉద్యాన విస్తరణ అధికారి బోడుకల రాము సూచించారు. పాలకుర్తి మండలం కన్నాల గ్రామ శివారులో రైతు పుప్పాల దయానంద్‌కు చెందిన పామాయిల్ తోటను వారు సందర్శించారు. వరికి బదులుగా ఆయిల్ పామ్, కూరగాయలు, పెసర, మినుము, బబ్బెర, ఉలవలు, నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు, కుసుమ వంటి పంటలు సాగు చేయాలని తెలిపారు. నీటి పొదుపునకు బిందు సేద్యం, తుంపర సేద్యం పాటించాలని, భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచిం చారు. పశు గ్రాస కొరతను నివారించేందుకు వరి గడ్డిని తగలబెట్టకుండా గడ్డి చుట్టలుగా కట్టి నిల్వ చేసుకోవాలన్నారు. పచ్చి పశుగ్రాసం కోసం జొన్న, సూపర్ నేపియర్, హెడ్జ్ లూసర్న్, బర్సీమ్, అలసంద, మొక్కజొన్న సాగు చేయాలని తెలిపారు. ఉద్యానవన శాఖ ద్వారా బిందు సేద్య పరికరాలు రాయితీపై అందుబాటులో ఉన్నాయని, ఆసక్తి గల రైతులు బి. రాము (8919896772)ను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పుప్పాల దయానంద్, ఎడెల్లి వేణు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్ ప్రక్రియతో కోట్లాది మంది ఓటు హక్కుకు ముప్పు

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్
- పెద్దపల్లిలో సీఐటీయూ, కేవీపీఎస్ , ఎస్ ఎఫ్ ఐ ఆందోళన



పెద్దపల్లి, ప్రభాతవార్త:

సర్ ప్రక్రియ పేరుతో దళితులు, ఆదివాసీలు, గిరిజనులు, మైనారిటీలు, యువత ఓట్లను తొలగిస్తున్నారని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ ఆరోపించారు. ఈ విధానాన్ని రద్దు చేసి తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజా సంఘాల పిలుపులో భాగంగా పెద్దపల్లిలో సీఐటీయూ, కేవీపీఎస్ , ఎస్ ఎఫ్ ఐ నాయకులు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసన చేపట్టి దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి కీలకమైన ఎన్నికల వ్యవస్థను బీజేపీ, ఆర్ ఎసఎస్‌కు అనుకూలంగా మార్చుతున్నారని విమర్శించారు. సర్ ప్రక్రియ ద్వారా తమకు వ్యతిరేకంగా ఓటు వేసే వారి ఓట్లను తొలగిస్తున్నారని, యువ ఓటర్ల హక్కులకూ నష్టం కలుగుతోందని అన్నారు. సీఐటీయూ జిల్లా నాయకురాలు జి. జ్యోతి మాట్లాడుతూ, ఈ ప్రక్రియ కారణంగా దేశంలో సుమారు 14 కోట్ల మంది వయోజన ఓటర్లు ఓటు హక్కు కోల్పోతున్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ స్వతంత్ర సంస్థగా పనిచేయాల్సిన అవసరం ఉందని, ఓటు హక్కు తొలగింపు ప్రజాస్వామ్యానికి విఘాతమని పేర్కొన్నారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు, విద్యార్థులు, యువత ఒత్తిడి తెస్తున్నా బీజేపీ ప్రభుత్వం ఆయనకు మద్దతుగా నిలుస్తోందని ఆరోపించారు. ఎసఎఫఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ, సర్‌కు వ్యతిరేకంగా నిరసన తెలిపే విద్యార్థులు, యువతపై కేసులు పెట్టి ఉద్యమాలను అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తొలగించిన ఓట్లను తిరిగి చేర్చి ఓటు హక్కును పరిరక్షించాలని కోరారు. ఈ ఆందోళనలో సిపెల్లి రవీందర్, మోదెంపల్లి శ్రావణ్, కొమురయ్య, రాకేష్, ఆది కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, గౌతమ్ సాహు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

రామగిరి ప్రభాతవార్త :



రామగిరి మండలం నాగ పెల్లి మాజీ సర్పంచ్ పొన్నం మధు గౌడ్(61) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు, పోలు కనకయ్య, ఆయన మృతి చాలా బాధా కరమని పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఎల్ నినో ను ఎదుర్కొనేందుకు రైతులకు అవగాహన

మల్యాల, ప్రభాతవార్త :

రాబోయే ఎనిమిది నెలల్లో ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు రైతులు తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై ఖేత్ బచావో కార్యక్రమంలో భాగంగా మండలంలోని రామన్నపేటలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం రానున్న రోజుల్లో ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, అట్టి పరిస్థితులను అధిగమించేందుకుగాను రైతులు ఇప్పటినుండే అప్రమత్తం కావాలని, భూగర్భ జలాలు కాపాడుకుని ఆరుతడి పంటలు వేయాలని సూచించారు, మొక్కజొన్న పెసర మినుములు శనగలు నూనె గింజలు పొద్దుతిరుగుడు వంటి తక్కువ నీటి ఆధారిత పంటలను వేసుకుంటే మేలని అన్నారు, అంతేకాకుండా కూరగాయలు పూల తోటలు ఆయిల్ ఫామ్ మామిడి వంటి డ్రిప్ ద్వారా సాగు చేసుకునే పంటలపై దృష్టి సారించాలన్నారు, కరికాలో రామన్నపేట సర్పంచ్ వకులాభరణం మోర్య, ఉద్యాన శాఖ అధికారి



మంజువాణి, సింగల్ విండో చైర్మన్ సతీష్ రెడ్డి, ఏ యువ శ్రీనివాస్ మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, రైతులు తిరుపతి, రెడ్డి, రమేష్ రెడ్డి ,నాంపల్లి, తిరుపతి పాల్గొన్నారు,

తిప్పాపూర్‌లో 33/11కేవీ సబ్‌స్టేషన్‌కు ఆమోదం.

.రూ.2.70 కోట్లతో నిర్మాణానికి పరిపాలనా, సాంకేతిక అనుమతులు

..వేములవాడ ప్రభాతవార్త:

వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ (గిబిళీశిదీదిలి) పరిపాలనా, సాంకేతిక అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు కార్పొరేట్ కార్యాలయం వరంగల్ నుంచి అక్టోబర్ 17న ఉత్తర్వులు జారీ చేసింది.తిప్పాపూర్ ప్రాంతంలో పెరుగుతున్న విద్యుత్ లోడ్, తరచూ ఏర్పడుతున్న అంతరాయాలను దృష్టిలో ఉంచుకుని సబ్‌స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించారు. 1!!5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌తో పాటు నాలుగు 11 కేవీ ఫీడర్లు ఏర్పాటు చేయనున్నారు. తిప్పాపూర్ ఎక్స్‌ప్రెస్, జయవరం, తిప్పాపూర్ ఏజీఎల్, మారుపాక ఫీడర్లు ఇందులో ఉంటాయి.సబ్‌స్టేషన్ నిర్మాణం, 33 కేవీ మరియు 11 కేవీ విద్యుత్ లైన్ల ఏర్పాటుకు కలిపి మొత్తం రూ.2.70 కోట్ల వ్యయం చేయనున్నారు. ఇందులో 3 కిలోమీటర్ల 33 కేవీ లైన్, 3.80 కిలోమీటర్ల 11 కేవీ లైన్ ఏర్పాటు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కొత్త సబ్‌స్టేషన్ అందుబాటులోకి వస్తే తిప్పాపూర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మెరుగుపడటంతో పాటు అంతరాయాలు తగ్గే అవకాశం ఉంది.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

దుండ్ర పల్లి గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య

బోయిన్ పల్లి ప్రభాత వార్త



ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యమని దుండ్ర పల్లి గ్రామ సర్పంచ్ జంగం అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో డాక్టర్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్న.

క్రిస్టల్ దిదిబీ369 పత్తి క్షేత్ర ప్రదర్శనకు విశేష స్పందన



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయినపల్లి మండల కేంద్రంలోని కొదురుపాక గ్రామంలో శుక్రవారం క్రిస్టల్ సంస్థ ఆధ్వర్యంలో క్రిస్టల్ సి సి హెచ్369 పత్తి పంట క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతుల నుండి విశేష స్పందన లభించింది.పత్తిలో అధిక దిగుబడులు సాధించేందుకు పాటించాల్సిన ఆధునిక సాగు పద్ధతులు, నాణ్యమైన విత్తనాల ఎంపిక, చీడపీడల నివారణ, పంట సంరక్షణ చర్యలపై సంస్థ ప్రతినిధులు రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. రైతుల సందేహాలను తెలుసుకుని పత్తి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.అనంతరం ఆదర్శ రైతు సింగిరెడ్డి బాలమల్లు ని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో క్రిస్టల్ సంస్థ ప్రతినిధులు దుర్గంటి మనోహర్ రెడ్డి, పోవరీ అజయ్, డీలర్లు, పెద్ద సంఖ్యలో రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

ముగిసిన చందుర్తి ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్



చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో ఇటీవల నిర్వహించిన చందుర్తి ప్రీమియర్ లీగ్ (సిపిల్) వేములవాడ నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది.ఈ టోర్నమెంట్‌లో హోరాహోరీగా జరిగిన పోటీల అనంతరం ప్రథమ బహుమతిని బబ్లు టీమ్ విజేతగా నిలిచింది. ద్వితీయ బహుమతిని తిరుమల్ రెడ్డి టీమ్ సాధించింది.టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలు, రన్నరప్ జట్లకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన నిర్వాహకులను అభినందించారు.

బోయినిపల్లి పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయినిపల్లి పోలీస్ స్టేషన్‌లో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు, విధులు మరియు బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బోయినిపల్లి ఎస్ఐ రమకాంత్ విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు, పోలీసుల విధులు, బాధ్యతలు, శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజల భద్రతలో పోలీస్ శాఖ పాత్ర గురించి వివరించారు.అలాగే, విద్యార్థులు పోలీస్ శాఖ పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకునేలా అవగాహన కల్పించారు. విద్యార్థులు పోలీసుల పట్ల భయం వీడి, ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు పోలీసులను సంప్రదించాలని సూచించారు. సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని, చట్టాలను గౌరవిస్తూ క్రమశిక్షణతో మెలగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బోయినిపల్లి ఎస్ఐ రమకాంత్‌తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌పై అవగాహన

..వేములవాడ ప్రభాత వార్త

:వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ శ్రీనివాసులు, పట్టణ సీఐ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసుల విధులు, ఎఫ్ఐఆర్ నమోదు, ఆయుధాలు, కమ్యూనికేషన్ పరికరాలు, లాకప్, షీ టీమ్స్, భరోసా కేంద్రాల పనితీరుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో డయల్ 112 ద్వారా పోలీసుల సహాయం పొందే విధానాన్ని డెమో ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు తాటిపల్లి గురుకుల విద్యార్థిని ఎంపిక

మల్యాల ,ప్రభాతవార్త;



ఇటీవల జగిత్యాల లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబందించిన పాఠశాలల బాక్సింగ్ పోటీలలో భాగంగా మల్యాల మండలం తాటిపల్లి గురుకుల పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న టీ.హరిని అండర్ 17 విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు, ఈ మేరకు రంగారెడ్డి జిల్లాలో ఈ నెల 25 నుండి 27 వరకు జరిగే రాష్ట్ర స్థాయి పాఠశాలల బాక్సింగ్ పోటీలలో విద్యార్థి పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు,

భీమేశ్వరాలయంలో భక్తుల రద్దీ

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. దసరా, బతుకమ్మ సెలవుల నేపథ్యంలో తెలంగాణతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేకువజాము నుంచే స్వామివారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు కోడె మొక్కులు, అభిషేకాలు, కుంకుమ పూజలు నిర్వహించారు.దేవస్థానం ఈవో రమాదేవి కుటుంబ సమేతంగా భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని, శాస్త్రోక్తంగా చండీ హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

బీసీలకు ఎమ్మెల్సీ పదవులలో సముచిత స్థానం కల్పించాలి

బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బీసీలకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవులలో సముచిత స్థానం కల్పించాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో అత్యధిక శాతం ఉన్న బీసీ లకు ఇవ్వవలసిన సమయం ఆసన్నమైందని బీసీలకు అనుకూలంగా ఎమ్మెల్సీలను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో బీసీ లకు పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

పోలీసుల విధులు చట్టాలపై విద్యార్థులకు అవగాహన

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్
అమర పోలీసుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకం: ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెక్కపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని పోలీసుల విధులు, చట్టాలు, భద్రతా చర్యలపై అవగాహన పొందారు.ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణ, ప్రజల భద్రత కోసం అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు.ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పోలీస్ చట్టాలు, సీసీ కెమెరాల వినియోగం, ఫింగర్ ప్రింట్ పరికరాల పనితీరు, ట్రాఫిక్ నియంత్రణ పరికరాల గురించి వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతా నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని విద్యార్థులకు



సూచించారు.గంజాయి, మాదకద్రవ్యాలు, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి, వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం కోసం డయల్ 112కు ఫోన్ చేయాలని, సైబర్ ఆర్థిక మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు.పోలీసులు చూపించిన పరికరాలను విద్యార్థులు ఆసక్తిగా పరిశీలించి, వాటి పనితీరు గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్, ఉపాధ్యాయులు, రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, బావు రెడ్డి, హెడ్ కానిస్టేబుల్, రిసెప్షన్ కానిస్టేబుల్ రేఖ, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ రాజశేఖర్, మనోహర్, దేవరాజు, అసిస్టెంట్ రైటర్ లహరి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

మల్లారంలో డిజిటల్ విద్యకు శ్రీకారం

.ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం
గ్రామీణ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించడమే లక్ష్యం: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.సేవా సంకల్ప అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిజిటల్ విద్య, కృత్రిమ మేధస్సు కార్యక్రమంలో భాగంగా కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. గ్రామీణ విద్యార్థులకు కంప్యూటర్ విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ నైపుణ్యాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ఉద్దేశమని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు



చేపడుతోందని, విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారానికి కూడా ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కొండ్రాపోలులో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసి సుమారు 1,500 మంది విద్యార్థులకు విద్యనందించే అవకాశం కల్పించామని వివరించారు.విద్యతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మల్లారం గ్రామ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. విద్యాభివృద్ధి, గ్రామాల సమగ్ర ప్రగతి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

సర్పంచ్ ఆ మజాకా.. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడిపైనే దాడా

జేసీబీ వివాదంతో దాడి.. కాంగ్రెస్ సర్పంచ్‌పై ఆరోపణలు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రత్నాకర్ రెడ్డిపై కాంగ్రెస్ సర్పంచ్ రంగు వెంకటేష్, ఆయన అనుచరులు దాడి చేసినట్లు బాధితుడు ఆరోపించారు. జేసీబీ వివాదమే దాడికి కారణమని పేర్కొన్నారు.రత్నాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కొన్ని రోజుల క్రితం సర్పంచ్ వెంకటేష్‌కు చెందిన జేసీబీని తాను పట్టుకోవడంతో తనపై కక్ష పెంచుకున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామంలో తాను ఒంటరిగా ఉన్న సమయంలో సర్పంచ్ తన అనుచరులతో కలిసి దాడి చేయడంతో గాయాలయ్యాయని తెలిపారు.ఈ ఘటనపై బాధితుడు వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తనపై దాడికి పాల్పడ్డారని ఆరోపించిన సర్పంచ్ రంగు వెంకటేష్‌తో




పాటు ఆయన అనుచరులపై విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

హనుమాజీపేట పీఎం శ్రీ పాఠశాలలో రాష్ట్ర అబ్జర్వర్ రజిత పరిశీలన

విద్యా సదుపాయాలు, ప్రయోగశాలల పనితీరుపై సమీక్ష

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను తెలంగాణ రాష్ట్ర పీఎం శ్రీ స్కూల్స్ అబ్జర్వర్ రజిత శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న విద్యా సదుపాయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సందర్శనలో భాగంగా అటల్ టింకరింగ్ ప్రయోగశాల, కంప్యూటర్ ప్రయోగశాల, కిచెన్ గార్డెన్‌ను పరిశీలించి వాటి నిర్వహణ, విద్యార్థులకు కలుగుతున్న ప్రయోజనాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారి అభ్యసన విధానం, పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా, సహపాఠ్య కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేసిన రజిత.. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి



దోహదపడేలా పాఠశాల చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఆధునిక విద్యా సదుపాయాలను సమర్థవంతంగా వినియోగిస్తూ, ఆచరణాత్మక అభ్యసనానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చి. శ్రీకాంత్ రావు, ఏఎంఓ బచ్చు అశోక్, ఎస్ఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

మండల పరిషత్ లో సర్వసభ్య సమావేశం



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ప్రత్యేక మండలాధికారి శరత్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు గ్రామాల అభివృద్ధిపై చర్చించడం జరిగిందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

సమరసతతోనే గ్రామాల అభివృద్ధి

అప్పాల ప్రసాద్



ప్రభాత వార్త కోనరావుపేట

సమరసతతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అఖిల భారత సమరసత వేదిక కళా ప్రముఖ్, తెలంగాణ కన్వీనర్ అప్పాల ప్రసాద్ అన్నారు సామాజిక సమరసత వేదిక కోనరావుపేట మండల కేంద్రంలో వివిధ గ్రామాల కుల పెద్దలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కుల భేదాలు, అంటరానితనానికి తావులేకుండా పండుగలు, ఉత్సవాలు కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు .అనంతరం కుల పెద్దలను సన్మానించారు.ఈకార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ కోకన్వీనర్ మోర శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు బోడ రవీందర్, కన్వీనర్ సుంకోజి రమేష్ చారి, కోడం రవి, జనమంచ భరత్ శర్మ వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ శిక్షణకు ముగ్గురు

సర్పంచుల ఎంపిక

ప్రభాత వార్త కోనరావుపేట

గ్రామ పంచాయతీ అభివృద్ధి, గ్రామ సభల నిర్వహణపై హైదరాబాద్



మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో జరిగే 3 రోజుల శిక్షణకు జిల్లా నుంచి ముగ్గురు సర్పంచులు ఎంపికయ్యారు .వీరిలో కోనరావుపేట మండలం మర్తనపేట సర్పంచ్ గ్యాదపాక దీపిక పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి ప్రణాళికలు, సర్పంచుల బాధ్యతలు, ప్రజా భాగస్వామ్యంతో అభివృద్ధిపై శిక్షణ ఇవ్వనున్నారు

చందుర్తిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చందుర్తి: ప్రభాతవార్త



చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 విద్యా సంవత్సరం కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం జరిగింది.ఈ సందర్భంగా 2006-07 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు చాలా రోజుల తర్వాత ఒకే వేదికపై కలుసుకుని, పాఠశాల రోజుల్లో మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకోవడం, అప్పటి అనుభవాలను గుర్తు చేసుకోవడంతో కార్యక్రమం ఆహ్లాదకరంగా సాగింది.పూర్వ విద్యార్థులు తమ చదువుకు పునాది వేసిన పాఠశాల, ఉపాధ్యాయులను సన్మానించారు . భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహించుకోవాలని, పూర్వ విద్యార్థుల మధ్య స్నేహబంధాన్ని పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు.పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మంథని లో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి మంత్రులకు విజ్ఞప్తి

మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రులకు వినతి పత్రం అందజేత

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని బస్టాండ్ ముందు రోడ్డు వెడల్పు లో భాగంగా చిరు వ్యాపారులకు సంబంధించిన షాపింగ్ కాంప్లెక్స్ పోతున్నందున అట్టి షాపింగ్ కాంప్లెక్స్ ను తిరిగి నిర్మించడానికి ఆర్టీసీ బస్టాండ్ కు సంబంధించిన కొంత స్థలాన్ని కేటాయించాలని కోరుతూ మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర మంత్రులకు వినతిపత్రం అందించారు. సందర్భంగా రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ ను , తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఆర్టిసి) ఎండీ వై. నాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంథని పట్టణంలోని బస్టాండ్ ముందు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ఆవశ్యకతను వారి దృష్టికి తీసుకెళ్లారు. మంథని పట్టణం రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో ప్రయాణికులు, వ్యాపారులు, పట్టణ ప్రజలకు అవసరమైన సదుపాయాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ ప్రాంతంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం ద్వారా వ్యాపార కార్యకలాపాలకు అనుకూలమైన వసతులు కల్పించడంతో పాటు, పట్టణ వాణిజ్య అభివృద్ధికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.అలాగే, షాపింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి వస్తే రోడ్డు విస్తరణలో భాగముగా షాపులు కోల్పోతున్న స్థానిక వ్యాపారులకు తిరిగి దుకాణా లు ఏర్పాటు చేసుకునే అవకాశం కలుగుతుందని, ప్రయాణికులకు, ప్రజలకు సౌకర్యవంతముగా ఉంటుందని వివరించారు. ఈ నిర్మాణం ద్వారా బస్టాండ్ పరిసర ప్రాంతాల అభివృద్ధికి, స్థానికంగా ఉపాధి అవకాశాల పెంపునకు కూడా దోహదపడే అవకాశం ఉందని తెలిపారు.మంథని పట్టణ సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, బస్టాండ్ ముందు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన అనుమతులు, నిధులు మరియు ఇతర సంబంధిత చర్యలపై పరిశీలన జరిపి, నిర్మాణ పనులు చేపట్టేందుకు సహకరించాలని మంత్రులు మరియు ఆర్టీసీ ఎండీని వారు కోరారు.మంథని పట్టణ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఈ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకొని, ప్రజలకు మరియు వ్యాపార వర్గాలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్ ఎల్లంకి వంశీ తో పాటు పలువురు పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించిన అరవింద్ కల్యాణ్

విషాదంలోనూ మానవత్వం చాటిన కుటుంబ సభ్యులు
సదాశయ ఫౌండేషన్ ప్రతినిధుల అభినందనలు

రామగిరి ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన యువకుడి నేత్రాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించేలా నిర్ణయం తీసుకున్న కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన ముత్తె అరవింద్ కల్యాణ్ (35) ఈ నెల 22న హన్మకొండలో జరిగిన బైక్ ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకు రావడం పలువురికి ఆదర్శంగా నిలిచింది.అరవింద్ కల్యాణ్ సమీప బంధువు లగిశెట్టి రాజకిశోర్ నేత్రదానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ఆయన సూచనతో నేత్రదానానికి కుటుంబ సభ్యులు అంగీకరించడంతో ఎల్‌వీపీ టెక్నీషియన్ నరేందర్ సహకారంతో మృతుడి కార్నియాలను సేకరించి హైదరాబాద్ ఐ బ్యాంకుకు పంపించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించే అవకాశం కలిగింది.కుటుంబ సభ్యులకు అభినందనలునేత్రదాత అరవింద్ కల్యాణ్‌కు పలువురు నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ముత్తె కళ్యాణి, చంద్రమోళి, సోదరుడు ముత్తె సుమన్‌తో పాటు నేత్రదానంపై అవగాహన కల్పించిన లగిశెట్టి రాజకిశోర్‌ను అభినందించారు. సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారు రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమోళి, జిల్లా అధ్యక్షుడు ఆరేపల్లి రాజమోళి, కె. సమ్మయ్య తదితరులు నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఇండోనేషియా అంతర్జాతీయ ఆర్ట్ ప్రదర్శన

అతిథిగా జేఎన్టీయూ అధ్యాపకుడు, త్రీడీ ఆర్టిస్ట్ కృష్ణ

రామగిరి ప్రభాతవార్త



ప్రముఖ అంతర్జాతీయ త్రీడీ ఆర్టిస్ట్, మంథని జేఎన్టీయూ కాంట్రాక్ట్ అధ్యాపకుడు సింగారపు శివరామకృష్ణ (ఎస్ ఆర్ ఆర్ కృష్ణ) ఇండోనేషియాలో జరగనున్న ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా, క్యూరేటర్ గా వ్యవహరిస్తున్నారు.ఇండోనేషియా ప్రభుత్వ మంత్రిత్వ శాఖ సహకారంతో సెకోల టింగి మల్టీమీడియా (ళీగిలీలీ) మరియు మల్టీమీడియా కాలేజ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ ప్రదర్శన అక్టోబర్ 28 నుండి నవంబర్ 10, వరకు ఇండోనేషియాలోని యోగ్యకార్త నగరంలో జరగనుంది.ఈ ప్రదర్శనలో 20 దేశాల నుండి 175 మంది కళాకారులు వేసిన 272 చిత్రాలు "ప్రపంచ లిపుల చారిత్రక వారసత్వం" అనే అంశంపై ప్రదర్శించనున్నారు. విశేషం ఏమిటంటే, ఎస్ఎస్ఆర్ కె అకాడమీ నుంచి ఈ ప్రదర్శనకు కృష్ణ శిష్యులు 17 మంది వేసిన చిత్రాలు కూడా ఎంపిక అయ్యాయి.కృష్ణ ప్రత్యేకంగా సృష్టించిన త్రీడి ఆర్ట్ ను రెండు వారాల పాటు ప్రదర్శించనున్నారు. ఇండోనేషియా, ఇండియా, ఇరాన్, చైనా, అర్జెంటీనా, కొలంబియా, ఫ్రాన్స్, జర్మనీ, కెన్యా, మొరాకో, మయన్మార్, పోలాండ్, రష్యా, సెర్బియా, సిరియా, టర్కీ, ఉక్రెయిన్, ఉరుగ్వే తదితర దేశాలు పాల్గొంటున్నాయి .ప్రదర్శన ప్రారంభోత్సవం అక్టోబర్ 28 ఉదయం 9 గంటలకు ఇండోనేషియా గౌరవ డిప్యూటీ మంత్రి నేజర్ పత్రియ చేతుల మీదుగా జరగనుంది .తనకు ఈ అవకాశం ఇచ్చిన, ఈవెంట్ నిర్వాహకులు, మిత్రులు మియోస సెప్ట కు కృష్ణ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భారత దేశం తరుపున ప్రదర్శనకు ఎన్నికైన పిల్లలు, వారి తల్లిదండ్రులు కృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఏఎంసీ చైర్మన్ కు పలువురి పరామర్శ

రామగిరి ప్రభాతవార్త



కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, మరియు హనుమకొండ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ వైనాల వినోద్ లను శుక్రవారం పలువురు పరామర్శించారు. గత రెండు రోజుల క్రితం వీరి తండ్రి వైనాల సాంబయ్య మృతి చెందారు. దీంతో శుక్రవారం జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, ముత్తారం మాజీ ఎంపీపీ నాగినేని జగన్మోహన్రావు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, ఏఎంసీ డైరెక్టర్ బుచ్చారావు, మాజీ సర్పంచ్ బుద్ధరి బుచ్చయ్య, మాజీ వైస్ ఎంపీపీ కొట్టే భూమయ్య, హనుమకొండ ఎస్సై నవీన్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కోండ్ర శంకర్ మాదిగ, నీలం శ్రీనివాస్, తో పాటు పలువురు సాంబయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు.ఆయన మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు



భూముల వివరాలను సరిచూసుకోవాలి

ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి
కేశనపల్లిలో భూ భారతి రీసర్వే అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త:



భూ భారతి రీసర్వేలో భాగంగా భూ యజమానులు తమ భూములకు సంబంధించిన వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకోవాలని ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి సూచించారు. శుక్రవారం ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రీసర్వే ప్రక్రియపై గ్రామస్తులకు వివరించారు. భూముల హద్దులను గుర్తించడం, రికార్డుల్లో అవసరమైన సవరణలు చేయడం, పట్టా పాస్‌బుక్‌ల ప్రాధాన్యత వంటి అంశాలను తెలియజేశారు. భూములకు సంబంధించిన సమాచారం కచ్చితంగా నమోదు కావడంతో పాటు రెవెన్యూ రికార్డుల్లో పారదర్శకత పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు. రీసర్వే సమయంలో భూ వివరాలను సరిచూసుకుని అవసరమైన సమాచారాన్ని అధికారులకు అందించాలని భూ యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెగూడ తిరుమల, ఉపసర్పంచ్ సదయ్య, సర్వేయర్లు, సంబంధిత శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందంద

రియాపూర్‌లో ఇందిరమ్మ ఇంటి స్లాబ్ పనులు ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, ముత్తారం మండల మాజీ జెడ్పీటీసీ చొప్పరి సదానందం అన్నారు. ముత్తారం మండలం దరియాపూర్ గ్రామానికి చెందిన ఎస్కే రజియాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో శుక్రవారం ఇంటి స్లాబ్ వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటి నిర్మాణానికి సహకరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఎస్కే రజియా, ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపెల్లి రాజయ్య, ఉపసర్పంచ్ కలవేన సమ్మక్క శేరాలు, వార్డు సభ్యులు దొడ్ల కిషన్, కమల, కందునూరి ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్వచర్ల సమ్మయ్య, తడక రాజయ్య, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజ్ కుమార్, వినోద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెట్ పల్లి డీఎస్పీని కలిసిన కాంగ్రెస్ నేత

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త



:జగిత్యాల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బైండ్ల శ్రీకాంత్ మెటుపల్లి డిఎస్పీ రాములు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. డీఎస్పీ రాములు సేవలు అమూల్యమని శ్రీకాంత్ కొనియాడారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేల ఆరోగ్యంతోనే సుస్థిర వ్యవసాయం

రైతులకు భూసార పరిరక్షణ, సమతుల్య ఎరువుల వినియోగంపై అవగాహ

పెగడపల్లి, ప్రభాతవార్త:

రైతులు భూసారాన్ని కాపాడుకుంటూ, శాస్త్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేపట్టాలని జగిత్యాల జిల్లా డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ జాన్ సుధాకర్ సూచించారు. పెగడపల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో నిర్వహించిన ఖేత్ బచావ్ అభియాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.భూసార పరీక్షలు చేయించుకొని, ఆరోగ్య కార్డుల సూచనల మేరకు సమతుల్యంగా ఎరువులు వినియోగించాలని తెలిపారు. సేంద్రియ ఎరువులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చన్నారు. నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, ఒకే పంటపై ఆధారపడకుండా పంటల



మార్పిడి చేపట్టాలని సూచించారు.రాబీ పంటల సాగుకు ముందే నీటి లభ్యతను అంచనా వేసుకొని ప్రణాళిక రూపొందించుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు పాటించాలని తెలిపారు. శాస్త్రీయ సాగు పద్ధతులతో పెట్టుబడి ఖర్చులు తగ్గించుకొని, దిగుబడులు పెంచుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, రాజారాంపల్లి సర్పంచ్ రమేష్ నాయక్, ఎల్లాపూర్ సర్పంచ్ రాజేశం, వ్యవసాయ విస్తరణ అధికారి అక్షయ్, రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆటస్థలంలో అక్రమ నిర్మాణం

ఆపాలిఎంపీడీవో, ఎంపీవో పై చర్యలు తీసుకోవాలని ఎస్సీ కాలనీవాసుల ధర్నా

పెగడపల్లి, ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆటస్థలంలో ఇల్లు నిర్మాణాన్ని అడ్డుకోవడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపిస్తూ ల్యాగలమర్రి గ్రామ ఎస్సీ కాలనీవాసులు పెగడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. నిర్మాణానికి సహకరిస్తున్నారంటూ ఎంపీడీవో , ఎంపీవో శశికుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఆరో సర్వే నంబరులో ఉన్న ప్రభుత్వ ఆటస్థలంలో గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఇంటి నిర్మాణం చేపడుతున్నారని కాలనీవాసులు ఆరోపించారు. ఈ విషయంపై రెండేళ్లుగా పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్, మంత్రి వరకు వినతిపత్రాలు అందించినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమపై అక్రమ కేసులు పెడుతూ బెదిరింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.ఆరో



సర్వే నంబరులోని భూమిలో నిర్మాణం చేపడుతూ, 240 సర్వే నంబరుకు సంబంధించిన పత్రాలను అధికారులకు సమర్పించారని కాలనీవాసులు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి, తప్పుడు పత్రాలు సమర్పించిన వారితోపాటు బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమాచారం అందుకున్న ఎస్సై కుమారస్వామి, ఆర్ఐ జమున ధర్నా స్థలానికి చేరుకుని, ఆర్డీవోతో పాటు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో కాలనీవాసులు ఆందోళన విరమించారు. ఈ ధర్నాలో కాలనీ సంఘం సభ్యులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

భూగర్భ జలాల పెంపునకు ఫామ్ పాండ్ పనులకు శ్రీకారం

మద్దులపల్లిలో నిర్మాణ పనులకు భూమిపూజ

పెగడపల్లి, ప్రభాతవార్త:



భూగర్భ జలాల పెంపుతో పాటు రైతులకు సాగునీటి భరోసా కల్పించే లక్ష్యంతో మద్దులపల్లి గ్రామంలో వి.బి.జి. రామ్ జీ పథకం కింద ఫామ్ పాండ్ నిర్మాణ పనులకు శుక్రవారం సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షపు నీటిని ఫామ్ పాండ్లలో నిల్వ చేసుకొని వ్యవసాయ అవసరాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నదీమ్ హుస్సేన్, ఉపసర్పంచ్ పెంటల తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ రజిత, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల అందజేత



గొల్లపల్లి,ప్రభాతవార్త :

అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు అన్నదమ్ములకు సామాజిక సేవకుడు ఎడమల భోజేందర్ రెడ్డి నిత్యావసర సరుకులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామానికి చెందిన గాదం రవి, రాకేష్ అన్నదమ్ములు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారి పరిస్థితి గురించి తెలుసుకున్న సామాజిక సేవకుడు ఎడమల భోజేందర్ రెడ్డి స్పందించి, వారికి బియ్యంతో పాటు నిత్యావసర సరుకులను అందజేశారు.అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న సమయంలో తమకు అండగా నిలిచి నిత్యావసర సరుకులు అందజేసిన భోజేందర్ రెడ్డికి రవి, రాకేష్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ నిమజ్జనం తర్వాత ఘర్షణ

ఐదుగురి పై కేసు నమోదు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

బతుకమ్మ నిమజ్జనం అనంతరం మెట్‌పల్లి పట్టణంలోని కాశిబాగ్ కాలనీలో జరిగిన ఘర్షణలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు గైని వంశీ ఫిర్యాదు మేరకు ఐదుగురు పై శుక్రవారం మెట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసుల వివరాల ప్రకారం.. శుక్రవారం తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో గైని మహేష్ తన మేనత్త చిట్టిని బతుకమ్మ నిమజ్జనం అనంతరం మోటార్‌సైకిల్‌పై ఇంటికి తీసుకెళ్తుండగా, ఎదురుగా వచ్చిన కొందరు యువకులు అతివేగంగా రావడంతో వారిని ప్రశ్నించాడు. దీంతో వారు మోటార్‌సైకిల్‌ను అడ్డగించి మహేష్‌పై దాడి చేశారు. అడ్డుకోడానికి వచ్చిన గైని అంజయ్యను కూడా కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.సమాచారం అందుకుని అక్కడికి చేరుకున్న గైని వంశీ, గైని రాజుపై కూడా బీరు సీసాలు, కట్టెలు, ఇటుకలతో దాడి చేసినట్లు తెలిపారు. ఈ ఘటనలో గైని వంశీ చేతులకు, గైని రాజు ఎడమ కంటికి, గైని అంజయ్య చేతులకు తీవ్ర గాయాలయ్యాయి.ఈ ఘటనకు సంబంధించి సోమిడి ప్రశాంత్, జంగం మున్నా, ఆపిల్ అలియాస్ నరసింహ, శంశాంక్, సూర్యతో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై పోరండ్ల పీ ఏ సీ ఎస్ కీలక నిర్ణయం

తిమ్మాపూర్, ప్రభాత వార్త



మండలంలోని పోరండ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీ ఏ సీ ఎస్)పాలకవర్గ సమావేశం చైర్మన్ గోపు తిరుపతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు పంట రుణాల మంజూరు, రుణాల పంపిణీ, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించాలని నిర్ణయించారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని చైర్మన్ తెలిపారు. సమావేశంలో వైస్ చైర్మన్ రావుల కృష్ణ, ఇన్‌చార్జ్ కార్యదర్శి మదన శ్రీనివాస్‌తో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు

గ్రాండ్ గా ప్రభాస్ బర్త్ డే

అలుగునూర్ చౌరస్తాలో వేడుకలు

చేసిన ఫ్యాన్స్.. పటాకలు కాల్చి, కేక్ కట్ చేసిన యూత్.

.తిమ్మాపూర్, ప్రభాత వార్త



:యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ బర్త్ డే వేడుకను కరీంనగర్ జిల్లా అలుగునూర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. రెబల్ స్టార్ ఫ్యాన్స్ గోపు చంద్రశేఖర్ రెడ్డి, గంగా రెబల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పటాకలు కాల్చారు. వేడుకలకు ముఖ్య అతిథిగా పోరండ్ల సింగిల్ విండో చైర్మన్ గోపు తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఫ్యాన్స్ కి స్వీట్లు తినిపించారు. ఈ వేడుకలో ప్రభాస్ ఫ్యాన్స్ ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కంది అశోక్ రెడ్డి, సిల్ల అనిల్, సిల్ల ప్రవీణ్, ఎలవేని శ్రావణ్, నూనె విష్ణు, ముంజ రాకేష్, ముంజ ప్రవీణ్ దాసం అజయ్, సిరిసిల్ల చందు అలుగునూర్ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం

చిగురుమామిడి, ప్రభాత వార్త



కుటుంబ పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న నిరుపేద కుటుంబానికి చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ అండగా నిలిచారు. గత పది రోజుల క్రితం గుండెపోటుతో జేరిపోతుల కుమార్ (32) అకాల మరణం చెందడంతో భార్య అనుష, ఇద్దరు చిన్నారులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ విషాదకర పరిస్థితుల్లో బాధిత కుటుంబానికి తన వంతు సాయం అందిస్తూ సర్పంచ్ మానవత్వాన్ని చాటుకున్నారు.మానవతా దృక్పథంతో ముందుకొచ్చి కుటుంబానికి 10,116 రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆపదలో అండగా నిలిచారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత అందించడం ద్వారా తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు.చిన్నారుల భవిష్యత్తుకు ప్రభుత్వం భరోసా కల్పించాలని,చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన ఇద్దరు చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, వారి పోషణ, చదువులు, కుటుంబ అవసరాల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా స్పందించి ఆర్థిక సహాయం అందించాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. నిరుపేద కుటుంబాన్ని ఆదుకొని చిన్నారుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు.

నూతన ఎంపిడిఓ ను సన్మానించిన ..జిలా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎల్.వెంకటేశ్వర రెడ్డి గురువారం భాద్యతలు స్వీకరించాడు. గురువారం ఆయనను జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలేల సత్యనారాయణ ,మండలములో కిష్టము పేట గ్రామ సర్పంచ్ తిరుమల శంకరయ్యలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి ,శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో క్లిష్ట ప్రసవానికి విజయవంతంగా శస్త్రచికిత్స

తల్లీబిడ్డ క్షేమం.. వైద్య బృందాన్ని అభినందించిన సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్

ఉచిత అధునాతన వైద్య సేవలను వినియోగించుకోవాలని పిలుపు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జూలపల్లి గ్రామానికి చెందిన 30 ఏళ్ల గర్భిణికి క్లిష్ట పరిస్థితుల్లో శస్త్రచికిత్స ద్వారా ప్రసవం నిర్వహించి తల్లీబిడ్డను క్షేమంగా కాపాడినట్లు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ వెల్లడించారు. గర్భిణి ఆసుపత్రికి వచ్చిన అనంతరం నిర్వహించిన పరీక్షలు, స్కానింగ్‌లో ఉమ్మనీరు చాలా తక్కువగా ఉండటం, శిశువు మలం విడుదల చేయడం, అధిక రక్తపోటు, గర్భాశయంలో సుమారు 10 సెంటీమీటర్ల ఫైబ్రాయిడ్ ఉన్నట్లు గుర్తించారు. పరిస్థితి



తీవ్రతను పరిగణనలోకి తీసుకుని వైద్య బృందం అప్రమత్తంగా శస్త్రచికిత్స నిర్వహించి విజయవంతంగా ప్రసవం చేసింది. గైనకాలజిస్ట్ డాక్టర్ రవళిక, అనస్థీషియా వైద్యురాలు డాక్టర్ కృష్ణవేణి, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ సిబ్బంది సేవలను సూపరింటెండెంట్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా ఆసుపత్రిలో లాపరోస్కోపిక్ సర్జరీలు, లేజర్ చికిత్సలు, ఫిస్టులా, యూరాలజీ శస్త్రచికిత్సలు, ఆర్థోస్కోపీ, కేటరాక్ట్ సర్జరీ, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ వంటి



అధునాతన సేవలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఖరీదైన చికిత్సల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా జిల్లా ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్య సేవలు పొందాలని ప్రజలకు సూచించారు.



అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ఆదివారం 20 కి.మీ సైకిల్ ర్యాలీ

పోస్టర్, రూట్ మ్యాప్‌లను ఆవిష్కరించిన సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల అక్టోబర్ 25వ తేదీ ఆదివారం రోజున నిర్వహించబోయే సైకిల్ ర్యాలీకి సంబంధించిన పోస్టర్, రూట్ మ్యాప్‌లను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తన కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఆదివారం ఉదయం ఈ సైకిల్ ర్యాలీ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమవుతుందని సీపీ తెలిపారు. పరేడ్ గ్రౌండ్ నుండి మొదలై బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోటలోని పొన్నం కాంప్లెక్స్, కెమిస్ట్ భవన్ మీదుగా సాగి, ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద యూ టర్న్ తీసుకుంటుంది. అనంతరం కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, నాఖా చౌరస్తా, బోట్ చౌరస్తా, కమాన్ చౌరస్తా, తిరిగి బస్టాండ్ సర్కిల్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా ప్రయాణించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద ముగుస్తుందని ఆయన వివరించారు. ఈ సైక్లింగ్ ర్యాలీ నగరంలో దాదాపు 20 కిలోమీటర్ల మేర జరగనుందని సీపీ పేర్కొన్నారు.

పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ పోలీస్ అమరవీరుల వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో, కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం కోరారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు



సవరన్ మసీదులో సీపీ గౌష్ ఆలం ప్రత్యేక ప్రార్థనలు

అమరవీరుల కుటుంబాలు, పోలీసు శాఖ సంక్షేమం కోసం ప్రత్యేక దువా

హాజరైన ఏసీపీలు, పోలీస్ అధికారులు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా స్థానిక సవరన్ మసీదులో కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సమాజ రక్షణ కోసం, శాంతిభద్రతల



పరిరక్షణలో విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అలాగే పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది క్షేమం, ప్రజా సంక్షేమం కోరుతూ ప్రత్యేక దువా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ !! సమాజ శాంతి కోసం అమరులైన పోలీసుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీతో పాటు ఏసీపీలు యాదగిరిస్వామి, వెంకటస్వామి, విజయకుమార్, టౌన్, ట్రాఫిక్ సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమతుల్లేని ప్రైవేట్ క్లినిక్‌లపై కొరడా

ప్రియాంక క్లినిక్ మూసివేతకు ఆదేశం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణంలో అనుమతుల్లేకుండా నడుస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. శుక్రవారం స్థానిక గాంధీనగర్ రోడ్డులోని ఖిప్రియాంక క్లినిక్‌ఖి పై హుజూరాబాద్ డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ ప్రభుదాస్ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా క్లినిక్ నిర్వాహకుడు కుమార్ మండల్‌ను ఆయన విచారించి, రికార్డులను పరిశీలించారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు లేని పత్రాలతో ఆయుర్వేద వైద్యం చేయడం చట్టవిరుద్ధమని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని హెచ్చరించారు. ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన బోర్డులను వెంటనే తొలగించి, క్లినిక్‌ను మూసివేయాలని ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి ఆసుపత్రిని మళ్లీ తెరిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

ప్రైవేట్ క్లినిక్‌లు నిర్వహించే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డీఆర్ఏ చట్టం కింద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, గడువు ముగిసిన వారు వెంటనే రెన్యువల్ చేసుకోవాలని డాక్టర్ ప్రభుదాస్ సూచించారు. లేనిపక్షంలో భారీ జరిమానాలతో పాటు ఆసుపత్రులను సీజ్ చేస్తామన్నారు. కొత్తగా క్లినిక్స్ ఏర్పాటు చేసేవారు అర్హత కలిగిన వైద్యులు, తెలంగాణ పారా మెడికల్ బోర్డు గుర్తింపు ఉన్న సిబ్బందిని మాత్రమే నియమించుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు బయో వేస్ట్ మేనేజ్‌మెంట్ పత్రాలతో పాటు అగ్నిమాపక శాఖ (ఫైర్ ఆఫీస్) నుంచి ఎన్ఓసీ తప్పనిసరిగా పొందాలని ఆయన స్పష్టం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో జిల్లా ఆరోగ్య బోధకులు పంజాల ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పోలీసు సిబ్బందిలో ప్రజానుకూల దృక్పథం పెంపొందించేందుకు వ్యాసరచన పోటీలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవం సందర్భంగా పోలీసు సిబ్బందిలో ప్రజానుకూల పోలీసింగ్‌పై అవగాహన పెంపొందించేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ (పరిపాలన) కె. శ్రీనివాస్ పర్యవేక్షణలో సీసీ ఆర్ బీ ఇన్‌స్పెక్టర్ గోపి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. పీసీ నుంచి ఏఎస్ ఐ వరకు సిబ్బందికి ప్రజలు పోలీసుల నుంచి ఆశించే సేవలు, సోషల్ మీడియా వినియోగంపై అంశాలు కేటాయించగా, ఎస్ ఐ/ఆర్ ఎస్ ఐ, ఆపై హోదాల అధికారులకు ప్రజల గౌరవం పొందడం, క్షేత్రస్థాయి పోలీసింగ్ బలోపేతంపై అంశాలు ఇచ్చారు. తెలుగు లేదా ఆంగ్లంలో వ్యాసాలు రాసే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమాలు జవాబుదారీతనం, వృత్తిపరమైన నిబద్ధతను పెంచుతాయని అధికారులు తెలిపారు.

పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ గజ్జి కృష్ణ

పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌లో రికార్డుల పరిశీలన

ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలని సూచన

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌ను పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ శుక్రవారం తనిఖీ చేశారు. స్టేషన్‌కు వచ్చిన ఏసీపీకి సీఐ రమేష్ బాబు మొక్క అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్‌లో వివిధ కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, కేసుల వివరాలు, వాటి నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండటంతో పాటు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సీఐ రమేష్ బాబు, పోలీసు సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ తనిఖీలో ఏసీపీ గజ్జి కృష్ణతో పాటు టౌన్ సీఐ కె. ప్రవీణ్ కుమార్, ఎస్సై ఆర్. స్వామి పాల్గొన్నారు.

ప్రజలకు అత్యవసర సేవలు అందించడమే రెడ్ క్రాస్ లక్ష్యం కావాలి

నూతన కార్యవర్గానికి కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచన

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లాలో మానవతా సేవలను బలోపేతం చేస్తూ రక్తదానం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన కార్యవర్గానికి సూచించారు. శుక్రవారం నూతన కార్యవర్గ సభ్యులు కలెక్టర్‌ను కలిసి పరిచయం చేసుకుని, జిల్లాలో చేపట్టబోయే సేవా కార్యక్రమాలపై చర్చించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు రక్తదాన శిబిరాలు నిర్వహించాలని, ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. మానవ సేవే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజలకు అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందించాలని, రెడ్ క్రాస్ సేవలను జిల్లా అంతటా విస్తరించేందుకు కార్యవర్గ సభ్యులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో నూతన చైర్మన్ ఎరబాటి వెంకటేశ్వర్ రావు, వైస్ చైర్మన్ సాదుల వెంకటేశ్వర్లు, కోశాధికారి పాంపాటి శ్రీకాంత్, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడు కావేటి రాజగోపాల్, డిస్ట్రిక్ట్ కమిటీ సభ్యులు డీవీఎస్ మూర్తి, గూళ్ళ అంజన్ కుమార్, వేల్పుల రమేష్, వేల్పూరి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.